


ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా పీఆర్‌టీయూ అభ్యర్థి శ్రీపాల్‌రెడ్డి



ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం

ప్రభాత వార్త

మంగళవారం 04, మార్చి 2025 16 పేజీలు


# మంత్రి పొంగులేటి మాటలు నీటి మీద రాతలు

## మంత్రి ఇలకాలో సొంత రిజిస్ట్రేషన్ కార్యాలయాలు లేవు




2వ పేజీలో...

- ఉమ్మడి జిల్లాలో రూ.250కోట్ల ఆదాయం
- అరకొర వసతి అద్దె భవనాల్లో రిజిస్ట్రేషన్ కార్యాలయాలు
- ముడుపులపై ఉన్న ప్రేమ కార్యాలయాల నిర్మాణాలపై లేని ఉన్నతాధికారులు

ఖమ్మం బ్యూరో, ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వానికి ఖజానాను నింపే రిజిస్ట్రేషన్ శాఖ అది. రోజువారి లక్షలాది రూపాయల ఆదాయంతో ఏడాదికి రూ250కోట్లను ప్రభుత్వ ఖజానాకు జమ చేస్తుంది. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం రిజిస్ట్రేషన్ శాఖతో వచ్చే రోజు వారి ఆదాయంపైననే ప్రభుత్వ సంక్షేమ కార్యకలపాలు,ఉద్యోగుల జీతభత్యాలు సాగిస్తుంది. అలాంటి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలకు సొంత భవనాలు లేకపోవడమే కాక అరకొర వసతులతో అద్దె భవనాల్లో నత్తనడకగా నడుస్తున్నాయి. ఎప్పుడో కట్టిన పురాతన భవనాలు కావడంతో బిల్డింగ్‌లకు పెచ్చులు ఊడి విద్యుత్ వైర్లు సరిగ్గా లేక విద్యుత్ ఎప్పుడు ఉంటుంటో ఎప్పుడు ఉండదో ఏ సమయంలో సిస్టమ్స్ ఎప్పుడు ఆగిపోతాయో అర్థంకాని పరిస్థితి రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో నెలకొంది.

రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన కొత్తలో రెవిన్యూ, గృహ నిర్మాణం సమాచారం శాఖతో పాటు స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ల శాఖ మంత్రిగా నైతిక బాధ్యతలు చేపట్టిన పొంగులేటి శ్రీనివాసరెడ్డి అతి త్వరలోనే జిల్లాలోని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు అన్నింటికి నూతన భవనాలు నిర్మించడంతో పాటు అధునాతన టెక్నాలజీతో కూడిన సౌకర్యాలు ఏర్పాటు చేస్తామని మంత్రి తెలిపారు. రిజిస్ట్రేషన్ల కోసం వచ్చే వినియోగదారులకు ఏ మాత్రం

# కోల్ సిల్లో బంకర్ ఫెయిల్యూర్‌పై.. ఉన్నత స్థాయి విచారణ



16 లో..

- కాంట్రాక్ట్ కంపెనీకి షోకాజ్ నోటీస్‌లు
- భవిష్యత్తులో నిషేధం కొనసాగుతుంది
- ప్రభాతవార్తతో సింగరేణి సిఎండి బలరాం
- నిర్వహణలేమి ఆందోళనలు కలిగిస్తున్నది

సత్తుపల్లి-ప్రభాతవార్త : కోల్‌సిలో బంకర్ ఫెయిల్యూర్ ఉదంతంపై సింగరేణి సంస్థ సిఎండి ఎన్ బలరాం స్పందించారు. సత్తుపల్లి జెవిఆర్ ఓపెన్‌కాస్ట్‌లో జరిగిన కుంభకోణంపై సోమవారం నాడు ప్రభాతవార్త అందించిన కధన నేపధ్యంలో ఫోన్‌లో మాట్లాడుతూ.,తనకు ఈమధ్యనే విషయం తెలిసిందని, వెంటనే సంబంధిత కాంట్రాక్ట్ కంపెనీకి షోకాజ్‌నోటీస్ జారీ చేయడం జరిగిందని వెల్లడించారు. సివిల్ విభాగంలో జరిగిన ఈ తప్పిదం క్షమించరానిదని, తీవ్రంగా పరిగణిస్తున్నామన్నారు. కాంట్రాక్టర్ ఇచ్చే సమాధానానికనుగుణంగా తదుపరి చర్యలుంటాయని, అవసరమైతే భవిష్యత్తులో ఈ కంపెనీకి సింగరేణిలో స్థానం లేకుండా బహిష్కరిస్తామని ఆయన వెల్లడించారు. తాను జైపూర్‌లో బిజీగా ఉన్నందున ఇంతకుమించి సమాచారం ఇవ్వలేకపోతున్నట్లు సిఎండి చెప్పారు.



2వ పేజీలో...

# ఖమ్మంలో మిర్చి బోర్డును ఏర్పాటు చేయాలి

- మిర్చి పంటను ఆహార పంటగా గుర్తించాలి
- క్వింటా ఒక్కంటికి రూ.25వేల చొప్పున కొనుగోలు చేయాలి
- అఖిలపక్షం ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ఆందోళన

ఖమ్మం మార్చి 3, ప్రభాతవార్త

ఖమ్మంలో మిర్చిబోర్డును ఏర్పాటు చేసి క్వింటా ఒక్కంటికి రూ.25వేల చొప్పున కొనుగోలు చేయాలని అఖిలపక్షం డిమాండ్ చేసింది. పెట్టుబడులు పెరిగిన నేపథ్యంలో రాను రాను ధరను తగ్గిస్తున్నారని అఖిలపక్ష నేతలు ఆరోపించారు. సోమవారం సిపిఐ, సిపిఎం, బిఆర్‌ఎస్, మాస్లైన్ పార్టీలు అనుబంధ రైతు సంఘాల ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ పక్షాల నేతలు మాట్లాడుతూ ఖమ్మంలో ప్రధాన పంటల్లో

# మంత్రి పొంగులేటి మాటలు నీటి మీద రాతలు

**(మొదటి పేజీ తరువాయి..)**

అసౌకర్యం లేకుండా చూస్తామని మంత్రి చెప్పిన మాటలు ఏడాది గడిచి పోయినప్పటికి నీటి మీద రాతలగానే మిగిలిపోయాయి. ఇది జిల్లాలోని ప్రభుత్వానికి ఏడాదికి రూ. 250కోట్ల ఆదాయానికి తెచ్చే పెట్టే రిజిస్ట్రేషన్ కార్యాలయాల దుస్థితి. ఈ కార్యాలయాల్లో పెచ్చులు ఊడి పైళ్లు అన్ని దుబ్బుపట్టి, బూజు పట్టి ఆనవాళ్లు కోల్పోతున్నాయి. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో 11సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు ఉండగా కేవలం 3 మాత్రమే సొంత భవనాల్లో నడస్తున్నాయి. మిగిలినవి అద్దె భవనాల్లోనే అరకొర వసతులతో కొనసాగుతున్నాయి. వాటిలో సత్తుపల్లి, మధిర, కొత్తగూడెంలో ప్రభుత్వ భవనాల ద్వారా ప్రజలకు సేవలు అందుతున్నాయి. ఇటు ఖమ్మం, ఖమ్మం రూరల్, కూసుమంచి, వైరా, కల్లూరు, ఇల్లందు, పినపాక, భద్రాచలం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలతో పాటు జిల్లా రిజిస్ట్రార్, చిట్ రిజిస్ట్రార్ కార్యాలయాలు కూడా అద్దె భవనాల్లో కొనసాగుతున్నాయి. ఈ ఇరుకు ప్రైవేట్ భవనాల్లో పైళ్లు భద్రపర్చుడం, విభాగాల వారిగా క్యాబిన్‌లు ఏర్పాటుకు స్థలం లేక అధికారులు ఉద్యోగులు ఇబ్బందులు పడుతున్నారు. ఉమ్మడి జిల్లాలో ప్రైవేట్ భవనాలకు చెల్లించాల్సి న అద్దె బకాయిలు కోటికి పైగా ఉన్నట్లు సమాచారం.

**– రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో కనీస సౌకర్యాలు కూడా కరువు–**

సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో కనీస సౌకర్యాలు కూడా లేవు. భూముల క్రయ విక్రయాలు నానాటికి పెరిగిపోతుండటంతో రియల్ ఎస్టేట్ వ్యాపారంలో భాగంగా అమ్మకందారులు, కొనుగోలు దారులు కార్యాలయాలకు నిత్యం వస్తూ ఉంటారు. ఆయా కార్యాలయాల్లో మరుగుదోడ్లు కాదు కదా కనీసం మంచినీటి సౌకర్యాలు కూడా కల్పించకలేకపోతున్నారు. అద్దె భవనాలు ఇరుకుగా ఉండటంతో కొన్ని విభాగాలన్నింటిని ఒక చోట చేర్చి కార్యకలపాలు సాగిస్తున్నారు. రిజిస్ట్రేషన్ కోసం వచ్చే ఆస్తుల క్రయ విక్రయదారుల ఫోటోలు దింపే కంప్యూటర్, రిజిస్ట్రార్ క్యాబినెట్ కలిసే ఉండటంతో అరుపులు కేకలతో ఏమి అర్థంకాని పరిస్థితి కార్యాలయాల్లో నెలకొంటున్నాయి.

**– శిధిలావస్థలో భవనాలు –**

సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు ఎప్పుడో పాతబడ్డ వాటిలో నలుగుతుండటంతో వర్షం కురిస్తే డాక్యుమెంట్లు భద్రపర్చిన గదులకు నీరు చెమ్మ తగిలి దెబ్బతింటున్నాయి. పలు మార్లు మీటింగ్‌లలో సబ్ రిజిస్ట్రార్లు, ఆయా కార్యాలయాల సిబ్బంది ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికి ఆదాయం ఎంత వచ్చిందో చూస్తున్నారో తప్ప మిగతా విషయాలు పట్టించుకోవడం లేదని వారు ఆవేదన చెందుతున్నారు. కార్యాలయాలకు వచ్చే పురుషులకు కాదు కదా మహిళలకు కూడా కనీసం వాష్‌రూమ్‌లు, కనీస సౌకర్యాలు కల్పించడం లేదు. ప్రభుత్వానికి ఏటా కోటాను కోట్ల రూపాయల ఆదాయం వస్తున్నప్పటికి క్రయ విక్రయదారులకు కనీస సౌకర్యాలు కల్పించడం లేదని ఆవేదన చెందుతున్నారు.

**– ఖమ్మంలో ఒక్క రిజిస్రేష్టన్‌కు 30 నిమిషాలు సమయం –**

జిల్లా కేంద్రమైన ఖమ్మం చుట్టు పక్కల కార్యాలయాల్లో ఒక్క డాక్యుమెంట్ రిజిస్ట్రేషన్ పూర్తి కావాలంటే అరగంట పడుతుంది. కంప్యూటర్ పరికరాలు పాతబడి పోవడంతో ఫోటోలు దిగే కాడా స్కానర్లు సరిగ్గా పనిచేయక వేలిముద్రలు సరిగ్గా పనిచేయకపోవడం, గంటల తరబడి సమయాన్ని వృదా చేయాల్సి వస్తుంది. కార్యాలయాల్లో వైర్లు, ఎక్కడిక్కడ వేలాడి బడి అపరిశుభ్ర వాతావరణంగా కనిపిస్తుంటాయి.

**– ప్రభుత్వ స్థలాలు ఉన్న నిధులు లేవు –**

జిల్లా కేంద్రమైన సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలకు జిల్లా రిజిస్ట్రార్, చిట్ రిజిస్ట్రార్, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలకు క్రిందటి ప్రభుత్వం స్థలాలు కేటాయించింది. అలాగే వైరా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయానికి 2016 జూన్ 12న శంకుస్థాపన చేసి ఇంకా పనులు మొదలు పెట్టలేదు. ఖమ్మం రూరల్ మండల కార్యాలయానికి పోలేపల్లి వద్ద స్థలం కేటాయించినప్పటికి పట్టించుకునే నాథుడే కరువయ్యారు.. అలాగే బీఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో కూసుమంచిలో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయానికి శంకుస్థాపన జరిగినప్పటికి దానికి ఇప్పుడు పురోగతి లేకుండా పోయింది. ఒక వైపు కార్యాలయాల ద్వారా ప్రభుత్వానికి ఆదాయం సమకూరుస్తునప్పటికి మరోవైపున డాక్యుమెంట్ రూపంలో ప్రజలు డాక్యుమెంట్లను భద్రపర్చాల్సి న అవసరం రిజిస్ట్రార్లకు ఉంది. జిల్లాలోని కొందరు ఉన్నతాధికారులు ఈ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లడంతో విఫలమయ్యారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. మాముళ్లను వసూలు చేసే ఆ శాఖాధికారులకు కార్యాలయాల అధునాతన సౌకర్యాలపై సొంత భవనాల ఏర్పాటుపై ప్రభుత్వానికి నివేదిక పంపి ఒత్తిడి పెంచే స్థితిలో లేరని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా ఉన్నతాధికారులకు మంత్రి దృష్టికి తీసుకువెళ్లి మంత్రి ఇలాకాలో సొంత సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.



# సీతారామ ప్రాజెక్టు పంప్ హౌస్‌ను పరిశీలించిన మంత్రి తుమ్మల

**అశ్వాపురం, ప్రభాతవార్త, మార్చి 03**

అశ్వాపురం మండలం లోని బిజీ కొత్తూరు వద్ద ఉన్న సీతారామ ప్రాజెక్టు పంపు హౌస్, మండలం లోని కుమ్మరిగూడెంలో దుమ్ముగూడెం ఆనకట్ట ను సోమవారం తెలంగాణ రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పినపాక నియోజకవర్గం లో 30 వేల ఎకరాలకు నీరు అందేలా సీతారామ ప్రాజెక్టు మారెళ్లపాడు లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారాపినపాక, మణుగూరు, అశ్వాపురం, బూర్గంపహాడ్ మండలాలకు ఈ ఖరీఫ్ సీజన్ నాటికీ సాగునీరు అందుబాటులోకి వస్తుంది అని అన్నారు. ఈ ప్రాజెక్టు కు అవసరమైన భూమిని భూసేకరణ ద్వారా రైతులకు నష్టపరిహారం చెల్లించి ప్రభుత్వం తీసుకుంటుంది అని ఈ భూ సేకరణ కు అన్ని రాజకీయ పార్టీ లు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమం లో పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, టీవీ ప్రసాద్ రాయల నాగేశ్వరరావు, దుర్గాప్రసాద్, సీతారామ ప్రాజెక్టు ఎస్ఈ, డిఈ, ఏఈ, నెల్లిపాక సొసైటీ అధ్యక్షులు తుక్కాని మధుసూదన్ రెడ్డి, అశ్వాపురం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఓరుగంటి బిక్షమయ్య, సీనియర్ నాయకులు గాదె కేశవరెడ్డి, ఓరుగంటి రమేష్, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, యూత్ కాంగ్రెస్ సభ్యులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిఘటన పోరాట యోధుడు సుభాష్ చంద్రబోస్

**11న జరిగే 9వ వర్ధంతి సభని జయప్రదం చేయండి**

**సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఆవునూరి మధు**



**ఖమ్మం మార్చి 3, ప్రభాత వార్త:**

మార్చి 11న ఖమ్మంలో సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి, ప్రతిఘటనోద్యమ సారథి రాయల సుభాష్ చంద్రబోస్(రవన్న) తొమ్మిదవ వర్ధంతిని నిర్వహిస్తున్నామని సిపిఐ(ఎంఎల్) న్యూడెమో క్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఆవునూరి మధు, గౌని ఐలయ్య లు తెలిపారు. సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ కార్యాలయంలో సోమవారం పార్టీ ఖమ్మం జిల్లా కార్యదర్శి ఎం .రాజేంద్రప్రసాద్ అధ్యక్షతన జరిగిన ప్రెస్ మీట్ లో వారు మాట్లాడుతూ 60వ దశకం చివరి కాలంలో ప్రపంచంలోను, భారతదేశంలోనూ విప్లవాల ప్రభంజనం వేసిన కాలంలో దేశంలో నక్సల్బరీ రైతాంగ సాయుధ పోరాటం ప్రత్యమ్నాయ పోరాట పంథను నిర్మాణాన్ని ఎజెండాగా మన ముందుంచిందని, ఈ పోరాట ప్రభావంతో విప్లవాల వెలువ పెల్లుబికిందని, ఈ ప్రభావాలతో కొనసాగిందే గోదావరిలోయ గిరిజన రైతాంగ ప్రతిఘటనోద్యమమని ఈ పోరాటాలు దేశంలోని యువతను మేల్కొల్పాయని, ఆ పోరాట స్ఫూర్తితో రాయల సుభాష్ చంద్రబోస్(రవన్న) సాధారణ విద్యార్థినుండి విప్లవోద్యమ నిర్మాణానికి మారుపేరుగా రూపొందాడని అన్నారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం వారసత్వం కలిగిన ఖమ్మం జిల్లా తిరుమలయపాలెం మండలం పిండిప్రోలు గ్రామంలో రవన్న జన్మించారని అన్నారు. భూస్వాములకు వ్యతిరేకంగా పోరాడి పేద ప్రజలకు భూములు పంచిపెట్టారని నిర్బంధ కాలంలో అడవి బాటపట్టి , అజ్ఞాత దళ కమాండర్ గా 48 సంవత్సరాలు రహస్య జీవితం గడిపిన పోరాటయోధుడని అన్నారు. రహస్య జీవితం గడుపుతూనే ఆదివాసి గిరిజన ప్రజానీకం కోసం ఫారెస్ట్ వారికి వ్యతిరేకంగా పోరాడి లక్షలాది ఎకరాల పోడు భూములను సాధించి పెట్టారన్నారు. విప్లవ పార్టీల ఐక్యత కోసం నిరంతరం రవన్న కృషి చేశారని, విప్లవోద్యమం చీలికల వలన పేద ప్రజలకు అన్యాయం జరుగుతుందని పాలకవర్గాలకు లాభం చేకూరుస్తుందని రవన్న బలంగా విశ్వసించేవాడన్నారు . దోపిడీ పీడనా అణిచివేత లేని సమ సమాజం కోసం తుది శ్వాస వరకు పోరాడిన రవన్న భారత విప్లవోద్యమ ఎవనికి పై జరగని ముద్ర వేశాడన్నారు. నే డు కేంద్రంలో అధికారంలో ఉన్న మోడీ , షా ల ప్రభుత్వం ఆదివాసీ, మైనారిటీల మీద దాడులు దౌర్జన్యాల ను కొనసాగిస్తుందని, వీటిని వెంటనే నిలుపుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రశ్నించే గొంతుకలపై నిర్బంధాన్ని కొనసాగిస్తూ కేసులు పెడుతూ జైలుపాలు చేస్తూ , ఆపరేషన్ కగారు పేరుతో అమాయకపు ఆది వాసీలను బూటకపు ఎన్కౌంటర్లతో హత మారుస్తున్నారని ప్రభుత్వాన్ని విమర్శిం చారు. ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టా లంటే ప్రజల ఎంత ఐక్యం కావాలని అందుకు రెవెన్యా చూపిన బాటలో పయ నించాలని వారు పిలుపునిచ్చారు. న్యూ డెమోక్రసీ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా మార్చ్ 11న ఉదయం 11 గంటలకు జడ్పీ సెంటర్ నుంచి భక్త రామదాసు కళా క్షేత్రం వరకు ప్రదర్శన అనం తరం సభను నిర్వహి స్తున్నామని జయప్రదం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు బండారి ఐలయ్య, అరుణో దయ నాగన్న, డేవిడ్ కుమార్ , ఖమ్మం డివిజన్ కార్యదర్శి కోలా లక్ష్మీనారాయణ, పాలేరు డివి జన్ కార్యదర్శి బజ్జూరి వెంకట్రామిరెడ్డి, జిల్లా నాయకులు వై. ప్రకాష్, ఎస్. కే. సుభాన్, శీలం సుదర్శన్ , పి. విప్లవ్ కుమార్ , ఐ. వెంకన్న , వివి. రావు, కే. సురేష్ , పి. లక్ష్మి తదితరులు పాల్గొన్నారు

# ఖమ్మంలో మిర్చిబోర్డును ఏర్పాటు చేయాలి

**(మొదటి పేజీ తరువాయి..)**



మిర్చి కూడా ఒకటని ఈ ఏడాది అననుకూల వాతావరణ పరిస్థితులు ఇతరత్రా కారణాలతో పెట్టుబడులు గణనీయంగా పెరిగాయన్నారు. గతేడాది ఇదే సమయంలో క్వింటా రూ. 20వేలకు విక్రయించిన మిర్చి ఇప్పుడు కేవలం రూ.12 వేల నుంచి రూ.13వేల వరకు మాత్రమే కొనుగోలు చేస్తున్నారని నేతలు ఆరోపించారు. ఖమ్మంలో మిర్చి సాగుకు అనుకూలంగా మిర్చిబోర్డును ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. క్వింటా రూ.25వేల చొప్పున కొనుగోలు చేసేంత వరకు ఆందోళన కొనసాగిస్తామని నేతలు తెలిపారు. ఈ సందర్భంగా రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు బాగం హేమంతరావు మాట్లాడుతూ మిర్చి పంటను ఆహార పంటల జాబితాలో చేర్చి మద్దతు ధరల నిర్ణయాక కమిటీ ద్వారా ప్రతి ఏడాది మిర్చి పంటకు గిట్టుబాటు ధర లభించేవిధంగా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. రైతాంగం పడుతున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో నాఫెడ్ ద్వారా మిర్చిని కొనుగోలు చేసేందుకు చర్యలు తీసుకోవాలని హేమంతరావు డిమాండ్ చేశారు. రైతాంగాన్ని విస్మరించిన ఏ ప్రభుత్వానికి భవిష్యత్తు లేదన్న వాస్తవాన్ని పాలకులు గుర్తించాలన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ పక్షాల నేతలు తాతా మధు, సండ్ర వెంకటవీరయ్య, కొండబాల కోటేశ్వరరావు, బానోత్ చంద్రావతి, పోతినేని సుదర్శన్రావు, దొండపాటి రమేష్, కొండపర్తి గోవిందరావు, అడ పా రామకోటయ్య, బొంతు రాంబాబు, మాదినేని రమేష్, ఆవుల వెంక టేశ్వర్లు, పుచ్చుకాయల సుధాకర్, బాగం ప్రసాద్ రైతులు పాల్గొన్నారు.

# నిషేదిత మావోయిస్టు పార్టీకి చెందిన
# 14 మంది సభ్యులు లొంగుబాటు

## వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు



*కొత్తగూడెం క్రైం, మార్చి 3 - ప్రభాతవార్త:*
నిషేదిత సీపీఐ మావోయిస్టు పార్టీకి చెందిన 14 మంది సభ్యులు జిల్లా పోలీసుల ఎదుట లొంగిపోవడం జరిగింది. జిల్లా పోలీసులు, 81 బెటాలియన్, 141 బెటాలియన్ సీఆర్పీఎఫ్ అధికారులు ఆదివాసీ ప్రజల అభివృద్ధి, సంక్షేమం కోసం నిర్వహిస్తున్న కార్యక్రమాల గురించి, ఆపరేషన్ చేయూత కార్యక్రమం ద్వారా లొంగిపోయిన మావోయిస్టు సభ్యులకు రాష్ట్ర రపభుత్వం కల్పిస్తున్న సౌకర్యాల గురించి తెలుసుకొని ఇకపై తాము కూడా కుటుంబ సభ్యులతో కలిసి ప్రశాంత జీవితం గడపాలని నిర్ణయించుకొని 14 మంది మావోయిస్టు సభ్యులు ఎస్పీ ఎదుట లొంగిపోవడం జరిగింది. ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం బీజాపూర్ జిల్లాకు చెందిన మడివి బీమా, సోడి ఉంగా, మడివి అడుమ, కుంజాం కోసా, కోవాసి నంద, మడివి బీమా, మడివి మాసా, కుంజాం లక్మా, వెట్టి లక్కే, మడవి చుక్కయ్య, వెట్టి కోసా, మడవి బీమా, సోడి రాధికా, కుహ్రామి కాజల్ ఉన్నారు. ఈ సందర్భంగా హేమచంద్రాపురంలోని పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఎస్పీ రోహిత్‌రాజు మాట్లాడుతూ... జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో నివసిస్తున్న వలస ఆదివాసీ ప్రజల అభివృద్ధి, సంక్షేమం కోసం చేపడుతున్న కార్యక్రమాలకు ఆకర్షితులై పోలీసుల ఎదుట లొంగిపోవడం వల్ల కలిగే ప్రయోజనాలు తద్వారా ప్రభుత్వం కల్పించే పథకాలతో లబ్ది పొందాలని, కుటుంబ సభ్యులతో కలిసి జీవనం గడపాలని నిర్ణయించుకొని ఈ రెండు నెలల కాలంలో 44 మంది మావోయిస్టులు జిల్లా పోలీసుల ఎదుట లొంగిపోవడం జరిగింది. గత కొంతకాలంగా నిషేదిత సీపీఐ మావోయిస్టు పార్టీ ఆదివాసీ ప్రజలలో ఆదరణ, నమ్మకం కోల్పోయి కాలం చెల్లిన సిద్దాంతాలతో పాటుగా, బలవంతపు వసూళ్లే లక్ష్యంగా పనిచేస్తూ ఏజెన్సీ ప్రాంత అభివృద్దిని అడ్డుకుంటూ ఏజెన్సీ ప్రాంతం అభివృద్ధి చెందితే తమకు మనుగడ ఉండదని భావించి అమాయకపు ఆదివాసీ ప్రజలకు భయభ్రాంతులకు గురి చేస్తున్నారనే విషయాలను గ్రహించి పైన తెలిపిన మావోయిస్టు సభ్యులు పార్టీని వీడి ఈ రోజు పోలీసుల ఎదుట లొంగిపోవడం జరిగింది.

### - తమకు మనుగడ ఉండదని...

గత కొంత కాలంగా నిషేదిత మావోయిస్టు పార్టీ ఆదివాసీ ప్రజలలో ఆదరణ, నమ్మకం కోల్పోయి, కాలం చెల్లిన సిద్దాంతాలతో పాటుగా బలవంతపు వసూళ్లకు పాల్పడుతున్నారు. ఏజెన్సీ ప్రాంత అభివృద్దిని, అడ్డుకుంటూ ఏజెన్సీ ప్రాంతం అభివృద్ధి చెందితే తమకు మనుగడ ఉండదని భావించి అమాయక ఆదివాసీ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారనే విషయాలను గ్రహించిన సదరు 14 మంది సభ్యులు అసంతృప్తికి లోనై స్వేచ్చాయుత జీవనాన్ని గడిపేందుకు జనజీవన స్రవంతిలోకి వచ్చినట్లు ఎస్పీ రోహిత్‌రాజు వెల్లడించారు. ఈ విలేఖరుల సమావేశంలో ఓఎస్డీ పరితోష్ పంకజ్, భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్, మణుగూరు డీఎస్పీ రవీందర్‌రెడ్డి, చర్ల సీఐ ఆలెం రాజువర్మ, తదితర పోలీసు అధికారులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

## యాకుబ్ జ్యూస్ స్టాల్ ప్రారంభించిన ఎస్పై



*లక్ష్మీదేవిపల్లి, మార్చి 3- ప్రభాతవార్త:*
యువత ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఎదురు చూడకుండా స్వయం ఉపాధి కొరకు నూతన వ్యాపారాలు ప్రారంభించడం శుభ పరిణామమని లక్ష్మీదేవిపల్లి ఎస్సై రమణారెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని సంజయ్‌నగర్ పరిధిలో గల జాతీయ రహదారిపై విలేకరి యాకుబ్ పాషా(బడే) స్వశక్తితో ఏర్పాటు చేసుకున్న జ్యూస్ స్టాల్ ను ప్రారంభించి,వ్యాపారం దిన దినాభివృద్ధి సాధించి మంచి లాభాలు రావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీదేవిపల్లి మండల యూత్ ప్రెసిడెంట్ జాలరపు ఈశ్వర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు జక్కపల్లి ప్రసాద్, బిల్లా, తాహెర్, సజ్జు, విజయ్, రాజు, మతిన్, విలేఖరి శ్రీను, మెట్రో రాందాస్, డీసీఎం రమేష్, బొమ్మసాని సర్వేశ్వరరావు, దిల్లు, తదితరులు పాల్గొన్నారు.

## పీహెచ్‌సీని తనిఖీ చేసిన డీఎంహెచ్‌వో



*కొత్తగూడెం టౌన్/సుజాతనగర్, మార్చి 3 - ప్రభాతవార్త:*
జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఎల్.భాస్కర్ నాయక్ సుజాత నగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి రికార్డులను పరిశీలించారు. సిబ్బంది సకాలంలో విధులకు హాజరు కావాలని ఆదేశించారు. నాన్ కమ్యూకబుల్ వ్యాధులకు సంబంధించి 30 ఏళ్ల పైబడిన వారికి స్క్రీనింగ్ నిర్వహించాలన్నారు. రోగులకు అందిస్తున్న వైద్య సేవలపై ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి రమేష్ పాల్గొన్నారు.

## సిబ్బంది సమయపాలన పాటించాలి: భాస్కర్ నాయక్



*జూలూరుపాడు, మార్చి 3 - ప్రభాతవార్త:*
ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది సమయపాలన పాటించాలని కొత్తగూడెం భాస్కర్ నాయక్ అన్నారు సోమవారం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా ఆయన తనిఖీ చేశారు ఈ సందర్భంగా ఆయన సిబ్బందితో మాట్లాడుతూ ప్రభుత్వ వైద్యశాలలో ప్రసవాలను పెంచాలని ఆదేశించారు వేసవి తాపం కారణంగా వడదెబ్బకు డిహైడ్రేషన్ బారిన పడకుండా ఓఆర్ఎస్ సప్లై చేయాలని ఆదేశించారు ఎన్ సి డి స్క్రీనింగ్ ను ఇంప్రూవ్ చేయాలని పేర్కొన్నారు అనంతరం ఫార్మసీ ,ల్యాబ్ రికార్డులను పరిశీలించారు వీరి వెంట వైద్యాధికారి వెంకటేశ్వర్లు సిబ్బంది తదితరులు ఉన్నారు.

## ఘనంగా కోట మైసమ్మ తల్లి ఆలయ వార్షికోత్సవ వేడుకలు

### - వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే రాందాస్ నాయక్..



*జూలూరుపాడు, మార్చి 3 - ప్రభాతవార్త:*
జూలూరుపాడు మండల పరిధిలోని పాపకొల్లు గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ కోట మైసమ్మ తల్లి ఆలయ తొమ్మిదవ వార్షికోత్సవ వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ఉదయం నుండి ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు కోరిన కోరికలు తీర్చే తల్లిగా భావించి భక్తులు మొక్కులు చెల్లించుకున్నారు వార్షికోత్సవ వేడుకలలో వైరా నియోజకవర్గ శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ ముఖ్యఅతిథిగా పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు రోకటి సురేష్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మంగీలాల్ నాయక్, రామిశెట్టి రాంబాబు, నాయకులు నున్న కృష్ణయ్య మహిళలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## టైలర్ వృత్తిదారులకు ఆర్థిక చేయూతనివ్వాలి

### - ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు కంచర్ల జమలయ్య



*కొత్తగూడెం టౌన్, మార్చి 3 - ప్రభాతవార్త:*
కార్పొరేట్ సంస్థలు, మాల్స్ ఏర్పాటుతో నష్టపోయి ఉపాధి కోల్పోతున్న టైలర్ వృత్తి దారులకు ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని ఏఐటీయూసీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు కంచర్ల జమలయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రామవరం పంజాబ్ గడ్డ సిపిఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ అనాదిగా టైలర్ వృత్తిపై ఆధారిపడి జీవిస్తున్న కుటుంబాలు రెడీమేడ్ వస్త్రాల ప్రవేశంతో ఉపాధి కోల్పోయి వారి కుటుంబాలు పస్తులు ఉండాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయని, వీరిని ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. పాఠశాలలు, కళాశాలల, వసతి గృహాల విద్యార్థుల యూనిఫారంను టైలర్లకు అప్పగించి ప్రస్తుత ధరలకు అనుగుణంగా కోలి చెల్లించాలని, వీరు ఆర్థికంగా స్థిరపడేందుకు సిఎం స్వయం సహాయక నిధి నుంచి ఒక్కో కుటుంబాలని రూ.5 లక్షల వడ్డీలేని ఋణం అందించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ గృహాలు, ఇతర సంక్షేమ పథకాలు అందించి భరోసా కల్పించాలని కోరారు. సమావేశంలో టైలర్లు ఎన్ నాగేశ్వరరావు, రమేషు, కొండ శ్రీనివాసు, సురేష్, సాయి, స్నేహ, రమా, సోనీ, కావ్య, కమల తదితరులు పాల్గొన్నారు.

## నేడు మాజీ మంత్రి రామ్‌రెడ్డి వెంకట్‌రెడ్డి వర్ధంతి

*కామేపల్లి,మార్చి 3 ప్రభాతవార్త:*
దివంగత నేత,ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రి రామ్‌రెడ్డి వెంకట్‌రెడ్డి 9వ,వర్ధంతి కార్యక్రమంను కామేపల్లి మండలం కొత్తలింగాల క్రాస్‌రోడ్డులో మంగళవారం ఉదయం 10గంటలకు వెంకట్‌రెడ్డి విగ్రహం వద్ద మండల కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు మండల కాంగ్రెస్ అధ్యక్షులు గింజల నర్సింహారెడ్డి సోమవారం తెలిపారు.జిల్లా, నియోజకవర్గ, మండల కాంగ్రెస్ నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు, యువజన, మహిళా కాంగ్రెస్ నాయకులు, అనుబంధ సంఘాల బాధ్యులు, గ్రామ శాఖల అధ్యక్షులు భారీ సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్, ఇల్లందు శాసన సభ్యులు కోరం కనకయ్య, తెలంగాణ రాష్ట్ర అగ్రికల్చర్ కమిషన్ డైరెక్టర్ రామ్‌రెడ్డి గోపాల్‌రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పువాళ్ళ దుర్గాప్రసాద్ తదితరులు ప్రసంగిస్తారని తెలిపారు.

# విద్యార్థులు ఒక గోల్ పెట్టుకుని ముందుకు సాగాలి

**-లక్ష్యాన్ని సాధించే వరకు కష్టపడాలి**

**-కేరీర్ గైడెన్స్ ప్రేరణ అవగాహన కార్యక్రమంలో ఐటిడిఏ పీవో బీ.రాహుల్**



దుమ్ముగూడెం, ప్రభాతవార్త :
గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న బాల బాలికలు పదవ తరగతి వరకు కోర్సులను విజయవంతంగా పూర్తి చేసి తదుపరి కోర్సులు ఏమి చదివితే ఎటువంటి ప్రయోజనం ఉంటుందన్న ఆలోచనకు వచ్చి జీవితంలో సాధించాల్సిన గోల్ ఒకటి ఏర్పాటు చేసుకొని ముందుకు పోతే అనుకున్నది సాధించవచ్చని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ విద్యార్థినిలకు సూచించారు. సోమవారం దుమ్ముగూడెం మండలం రామచంద్రుని పేట గిరిజన సంక్షేమ శాఖ బాలికల ఆశ్రమ పాఠశాలలో విద్యార్థినీ విద్యార్థులకు కెరీర్ గైడెన్స్ ప్రేరణ అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. అనంతరం విద్యార్థినీ విద్యార్థులతో మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థినిలే కాక ఎనిమిదో తరగతి వరకు చదువుతున్న విద్యార్థిని,



విద్యార్థులు భవిష్యత్తులో ఏ రంగంలో స్థిరపడాలని అనుకుంటున్నారో, ఇప్పటినుండే కెరీర్ గైడెన్స్ పై అవగాహన కల్పించే ఉద్దేశంతో విద్యా ఉద్యోగ సమాచారం కోసం ఈ ఫ్లెక్సీలను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఇది ఎంతగానో విద్యార్థులకు విద్యార్థులకు ఉపయోగపడుతుందని దీన్ని విద్యార్థిని విద్యార్థులు సద్వినియోగం చేసుకునేలా సంబంధిత ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు బాలబాలికల్లో అంతర్గతంగా దాగి ఉన్న టాలెంట్ను గుర్తించి వారిలో విద్యా ప్రమాణాలు మరింత పెంపొందించేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అన్నారు. వారి ఆకాంక్షలకు అనుగుణంగా తర్ఫీదు ఇవ్వాలని, పదో తరగతి పరీక్షలలో ఉత్తీర్ణులు అయ్యేలా చర్యలు తీసుకోవడంతో పాటు తదుపరి కోర్సులపై వారికి పూర్తిగా అవగాహన కల్పించాలని అన్నారు. విద్యార్థినిలు తప్పనిసరిగా పదవ తరగతి కాగానే ఒక గోల్ ఏర్పాటు చేసుకొని సామర్థ్యాలను పెంచుకోవాలని, ప్రతిరోజు పాఠశాలల్లో పెట్టిన చార్టులు గమనించి వాటిలోని సారాంశాలను ఉపాధ్యాయులను అడిగి తెలుసుకోవాలని అన్నారు. కెరీర్ గైడెన్స్ పై మీ పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వివిధ శాఖల లో పనిచేసే నిష్ణాతులైన ఉద్యోగస్తులు వారు ఉద్యోగాలు ఎలా పొందారు వాటికి సంబంధించిన సాధక బాధల గురించి విపులంగా వివరించారని, ప్రతి ఒక్కరు శ్రద్ధగా విన్నారు, కాబట్టి భవిష్యత్తులో మీరు ఏమి కాదల్చుకున్నారు ఇప్పటినుంచే ప్రణాళికల రూపొందించుకొని ముందుకు పోవాలని అన్నారు. చాలామంది విద్యార్థిని విద్యార్థులు భవిష్యత్తులో ఏమి కాదల్చుకున్నారో చాలా విపులంగా చెప్పారని, చాలా సంతోషం మీ తల్లిదండ్రులు మీ మీద ఎంతో నమ్మకముతో మీ భవిష్యత్తు బాగుపడాలని కాయకష్టం చేసుకుంటూ మిమ్మల్ని చదివిస్తున్నారని వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా వారి కోరిక నెరవేర్చాలని అన్నారు. నేను చదువుకునే రోజుల్లో నా యొక్క గోలు పైలెట్ కావాలని అనుకునేవాడినని, కానీ ఎనిమిదో తరగతి వరకు చదివే రోజులలో ఐఏఎస్ ఆఫీసర్ మా పాఠశాలకు రావడం వలన ఆమెను స్ఫూర్తిగా తీసుకొని ఐఏఎస్ కావాలని అనుకున్నానని, కానీ అనుకోని సమయంలో విద్యుత్ శాఖలో ఏఈగా విధులు నిర్వహించానని, నా యొక్క స్నేహితుని సలహా వలన ఆయన ఇచ్చిన స్ఫూర్తితో నేను ఐఏఎస్ ప్రిలిమినరీ పరీక్షలు రాసి ఐఏఎస్ గా సెలెక్ట్ అయ్యానని, కావున విద్యార్థిని విద్యార్థులు ప్రతి ఒక్కరూ కష్టపడి చదివి అనుకున్నది సాధించే వరకు పట్టుదలగా చదివి మంచి ఉద్యోగాలు సాధించుకొని జీవితంలో స్థిరపడాలని విద్యార్థిని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని మణెమ్మ, ఏవో మరియు స్పెషల్ ఆఫీసర్ సున్నం రాంబాబు, ఏ సి ఎం ఓ రమణయ్య, ఏటీడీఓ అశోక్ కుమార్, ఎంఈఓ సమ్మయ్య, తాసిల్దార్ అశోక్ కుమార్, ఎంపీడీవో రామకృష్ణ, హెచ్ఎంలు నరసింహారావు, బట్టు రాములు, సోమశేఖర్, నరేందర్, సర్వేశ్వర దొర మరియు వివిధ శాఖల అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఏజెన్సీ యువత అన్ని రంగాల్లో ముందుండాలి

**-దుమ్ముగూడెం పోలీసుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మండల స్థాయి వాలీబాల్ పోటీలు ముగింపు**

**-పాల్గొన్న ఏఎస్పీ విక్రాంత్‌కుమార్ సింగ్**



దుమ్ముగూడెం, ప్రభాతవార్త :
దుమ్ముగూడెం పోలీసుల ఆధ్వర్యంలో నాలుగు రోజుల పాటు ములకపాడు క్రీడా మైదానంలో జరిగిన మండల స్థాయి వాలీబాల్ పోటీలు సోమవారం ముగిశాయి. ఈ ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ ఐపిఎస్ హాజరయ్యారు. జిల్లా ఎస్పీ రోహిత్ రాజు సూచనలు మేరకు దుమ్ముగూడెం పోలీసులు ఏర్పాటుచేసిన ఈ మండల స్థాయి వాలీబాల్ పోటీలలో 54టీమ్ లు పాల్గొనగా .. కొత్తమారేడుబాక మరియు అంజుబాక టీం లు ఫైనల్ కు చేరుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పోలీస్ అధికారులు, సిబ్బంది మరియు స్థానిక ప్రజలు ఉత్కంఠభరితంగా సాగిన ఈ ఫైనల్ మ్యాచ్ ను ఆసక్తితో తిలకించారు. ఈ సందర్భంగా ఏఎస్పీ విక్రాంత్‌కుమార్‌సింగ్ మాట్లాడుతూ .. ఏజెన్సీ ప్రాంతాల్లోని యువత చదువుతోపాటు క్రీడల్లోను రాణిస్తూ ప్రాంతానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు. దుమ్ముగూడెం మండలం నుండి యువత క్రీడల్లో జాతీయస్థాయి వరకు చేరుకొని ఈ ప్రాంతానికి, జిల్లాకి, రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని ఆశించారు. మారుమూల ఏజెన్సీ ప్రాంతాల్లో నివసించే ఆదివాసి ప్రజల అభివృద్ధి మరియు సంక్షేమం కోసం జిల్లా ఎస్పీ సారథ్యంలో పోలీస్ శాఖ తప్పున ఎన్నో కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఏజెన్సీ ప్రాంతాల్లోని ప్రజలకు మరింత చేరువయ్యేలా భవిష్యత్తులో కూడా వివిధ రకాల కార్యక్రమాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ఏజెన్సీ ప్రాంతాల్లో నివసించే యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం కోసం పోలీసు శాఖ తరపున వారికి ప్రత్యేకంగా శిక్షణ ఇప్పంచడంతో పాటు, నిత్యం వారికి అందుబాటులో ఉంటూ వారికి కావలసిన సౌకర్యాలను అందించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో దుమ్ముగూడెం సిఐ రమేష్, ఎస్సైలు అశోక్, ఎస్సైలు వెంకటప్పయ్య, కేశవ మరియు తదితరులు పాల్గొన్నారు. మండల స్థాయి వాలీబాల్ పోటీల్లో మొదటి బహుమతి గెలుచుకున్న కొత్త మారేడుబాక ,రెండవ బహుమతి గెలుచుకున్న అంజుబాక టీం లు ఏఎస్పీ చేతుల మీదుగా బహుమతులను అందుకున్నారు.



# పురుగుమందు సేవించి వ్యక్తి మృతి

దుమ్ముగూడెం, ప్రభాతవార్త:
దుమ్ముగూడెం మండల పరిధిలోని చెరుపల్లి గ్రామానికి చెందిన కోనబోయిన వెంకటేశ్వర్లు (40) అనే వ్యక్తి పురుగుమందు సేవించి మృతిచెందాడు. మృతుని భార్య కోనబోయిన భద్రమ్మ, దుమ్ముగూడెం పోలీసు స్టేషన్‌లో సోమవారం చేసిన ఫిర్యాదు వివరాలు ఇలా ఉన్నాయి ... మృతుడు వెంకటేశ్వర్లు మద్యానికి బానిసై తరుచూ ఇంట్లో గొడవలు పడే వాడని, ఈ క్రమంలో ఆదివారం చెరుపల్లిలోని ఒక శుభకార్యానికి కుటుంబసమేతంగా హాజరయ్యామని సాయంత్రం ఇంటికి తిరిగి వచ్చే లోగా భర్త వెంకటేశ్వర్లు వాంతులు చేసుకుంటున్నాడని, పురుగుమందు వాసన రావడంతో సమీప బంధువుల సహాయంతో చికిత్స నిమిత్తం భద్రాచలం తరలించగా మృతిచెందినట్లు ఫిర్యాదులో పేర్కొంది. కేవలం మద్యానికి బానిసై ఇంట్లో మందలించామనే మనస్థాపంతో పురుగు మందు సేవించి మృతిచెందాడని భర్త వెంకటేశ్వర్లు మృతిపై ఎటువంటి అనుమానాలు లేవని భార్య భద్రమ్మ ఫిర్యాదు చేయగా దుమ్ముగూడెం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.




# మిర్చి రైతాంగానికి మద్దతు ధర కల్పించాలి

**-నియోజకవర్గ వ్యాప్తంగా నిరసనలకు బీఆర్ఎస్ పిలుపు**

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :



భద్రాచలం నియోజకవర్గ వ్యాప్తంగా మిర్చి ఆధారిత రైతాంగం ఎక్కువగా ఉండి ఆరుగాలం కష్టపడ్డ రైతుకి గిట్టుబాటు ధర కల్పించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని క్వింటా మిర్చికి మద్దతు ధర కనీసం రూ.30 వేలు ఇవ్వాలని రైతాంగాన్ని ప్రభుత్వం అన్ని రకాలుగా ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం నియోజకవర్గంలోని చర్ల, దుమ్ముగూడెం, భద్రాచలం మండలాల్లో నిరసన కార్యక్రమాలు నిర్వహించాలని పార్టీ శ్రేణులకు నియోజకవర్గ నాయకులు రావులపల్లి రాంప్రసాద్, మానే రామకృష్ణ పిలుపునిచ్చారు.

# ఎల్రక్టిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ సమస్యలపై పొదెం వీరయ్యకు వినతి

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :
తెలంగాణ స్టేట్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ రిజిస్టర్ నెంబర్ 327 ఐఎన్‌టీయూసీ అనుబంధం యూనియన్ సమస్యలపై సోమవారం తెలంగాణ ఫారెస్ట్ డెవలప్మెంట్ కార్పొరేట్ చైర్మన్ పోదేం వీరయ్యకు వినతిపత్రం సమర్పించారు. స్థానిక పొదెం వీరయ్య క్యాంపు కార్యాలయంలో ఆ యూనియన్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి సమస్యలను పరిష్కరించాలని విన్నవించారు. సానుకూలంగా స్పందించిన పొదేం వీరయ్య రాష్ట్ర సెక్రటరీ జనరల్ ఇనుగాల శ్రీధర్‌ను చరవాణి ద్వారా సంప్రదించి సమస్యలను పరిష్కరించాలని కోరారు. అనంతరం ఉద్యోగులతో మాట్లాడుతూ .. ఉద్యోగులకి ఎటువంటి సమస్యలు ఉన్న నాదృష్టికి తీసుకురావాలని మీ వెంట కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లవేళలా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా పొదెం వీరయ్యకు ఆ యూనియన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ, డివిజన్ కమిటీలు ధన్యవాదములు తెలియజేశారు.



# హైకోర్టు అడిషనల్ గవర్నమెంట్ ప్లీడర్ గా జెట్టి సల్మాన్ రాజ్

భద్రాచలం అర్బన్, ప్రభాతవార్త :
భద్రాచలం పట్టణానికి చెందిన న్యాయవాది జెట్టి సల్మాన్ రాజ్ ని తెలంగాణ రాష్ట్ర హైకోర్టుకు అడిషనల్ గవర్నమెంట్ ప్లీడర్ గా నియమితులయ్యారు. ఈ మేరకు ప్రభుత్వం ఉత్వర్వులు జారి చేసింది. ఈ సందర్భంగా సాల్మన్‌రాజ్ మాట్లాడుతూ .. నియమానికీ సహకరించిన డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, జిల్లా మంత్రులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి, తుమ్మల నాగేశ్వరావు, మహబూబాబాద్ ఎం పి పోరిక బలరాం నాయక్, భద్రాచలం ఎమ్మెల్యే డా. తెల్లం వెంకట్రావులకు కృతజ్ఞతలు తెలియజేసారు.. అధేవిధంగా తనకి ఇటువంటి గుర్తింపు రావడానికి మొదటినుంచి తన వెన్నంటే ఉంటు పూర్తి స్థాయిలో సహాయ సహకారాలు అంధించిన టిపిసిసి రాష్ట్ర కమిటీ సభ్యుడు బుడగం శ్రీనివాస్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసారు.



# పోలీసులకు దీటుగా ఎక్సైజ్ శాఖ పని చేయాలి...

**- పురోగతిపై సంతృప్తి.. మరింత కృషి దిశగా పయనించాలి**

కొత్తగూడెం, మార్చి 3 - ప్రభాతవార్త:



ఎక్సైజ్ అధికారుల నుంచి కానిస్టేబుల్ వరకు పోలీసులకు దీటుగా పని చేసిడిపార్టుమెంట్‌కు మంచి పేరు తీసుక రావాలని ఎక్సైజ్ ఎన్ ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ కమలాసన్‌రెడ్డి అన్నారు. సోమవారం ఖమ్మం, కొత్తగూడెం, పెద్దపల్లి, కాగజ్‌నగర్, నిర్మల్ ప్రాంతాలకు చెందిన 86 మందికి ఎక్సైజ్ అధికారుల నుంచి కానిస్టేబుల్ వరకు డైరెక్టర్ వి.బి.కమలాసన్‌రెడ్డి చేతుల మీదుగా క్యాష్ అవార్డులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమం ఎక్సైజ్‌శాఖ (అబ్కారీ భవన్) సమావేశ మందిరంలో జరిగింది. తెలంగాణలో ఎక్సైజ్‌శాఖ పట్టుకుంటున్న గంజాయిలో 90 శాతం గంజాయిని భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం జి ల్లాలో పట్టుకోవడం అనందంగా ఉం దన్నారు. ఏఓబీ నుంచి వస్తున్న గంజాయిని పట్టుకోవడంతో పాటు ఇతర మార్గాల్లో కూడ గంజాయి తరలివెలుతున్న మార్గాలను కనిపెట్టాలన్నారు. ఏపీ, ఒరిస్సాల్లో పండుతున్న గంజాయి దేశంలోని అన్ని ప్రాంతాలకు వెలుతుం దని అన్నారు. నేరస్థులకు శిక్షలు పడినపుడు నిందితులకు నేరం చేయాలంటే భయం వేస్తుందని అన్నారు. గంజాయిని పట్టుకున్నప్పుడు పంచనామా నుంచి కేసు ట్రయల్, శిక్షణలు పడేవిధాంగా చార్జిషీట్స్ రాయాలని సూచించారు. ప్రస్తుతం ఎక్సైజ్ శాఖ పని తీరు బాగుందని, మరింతగా కృషి చేసి ప్రభుత్వం అదేశించిన రీతిలో గంజాయి, డ్రగ్స్‌ను లేకుండా చేయడానికి ప్రయత్నాలు చేయాలన్నారు. ఖమ్మం, కొత్తగూడంలో 72 మందికి, పెద్దపల్లి, సుల్తానాబాద్ నుంచి 8 మందికి, కాగజ్‌నగర్, నిర్మల్ నుంచి 3 ముగ్గరికి, అపరేషన్ ధూల్‌పేట్‌లో భాగంగా ఎక్సైజ్ సూపరిండెంట్ నంద్యాల అంజి రెడ్డి, సీఐలు మదుబాబు, గోపాల్ నగదు రివార్డులను అందించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్‌తోపాటు జాయింట్ కమిషనర్ ఖురేషి, కరీంనగర్, ఖమ్మం డిప్యూటి కమిషనర్లు డేవిడ్ రవికాంత్, జనార్ధన్‌రెడ్డి అసిస్టెంట్ కమిషనర్లు ప్రణవీ, గణేష్‌లతోపాటు ఎక్సైజ్ సూపరిండెట్లు నంద్యాల అంజి రెడ్డి, పెద్దపల్లి, నిర్మల్ మహిపాల్, రజాక్, ఏఈఎస్‌లు తిరుపతి, కరమ్‌చంద్ పాల్గొన్నారు. ఏ సి గణేష్, సీఐ రహిమ్‌ఉన్నిషా బేగం, హెడ్ కానిస్టేబుల్ రహిమ్‌లను డెరెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు.



# స్కూల్ యూనీఫాం స్టిచ్చింగ్‌పై శిక్షణ తరగతులు

కొత్తగూడెం, మార్చి 3 - ప్రభాతవార్త:

డీఆర్‌డీవో ఆధ్వర్యంలో విద్యార్థులకు యూనిఫామ్ లు కుట్టుటకు గాను కమ్యూనిటీ రిసోర్స్ పర్సన్స్‌కు రెండు రోజుల జిల్లా స్థాయి అవగాహనా సదస్సు ఏర్పాటు చేయడమైనది. ఈ సదస్సులో కమ్యూనిటీ రిసోర్స్ పర్సన్స్‌కు "బల్క్ కటింగ్, స్టిచింగ్, క్లోత్ లో రకములు, క్లోత్ పన్నాలు, కొలతలు తీసుకునే విధానం, మరియు కాజా మరియు గుండీ లు కుట్టే మెషిన్స్ పై శిక్షణ ఇవ్వటం జరిగింది. జిల్లా రీసోర్స్ టీం ఆరుగురు టీవోటీ సభ్యులు, హబ్ మోడల్, మండల స్థాయి రీసోర్స్ పర్సన్లు 132 మంది, స్పోక్ మోడల్, గ్రామస్థాయి రీసోర్స్ టీం ప్రతీ గ్రామం నుంచి 10 మంది చొప్పున పాల్గొన్నారు. డీఆర్‌డీవో విద్యాచందన, డీఈవో వెంకటేశ్వర చారి, అర్బన్ పీడీ, డీపీఎం, ఏపీఎంలు పాల్గొన్నారు.



# గణేష్ టెంపుల్‌కి రూ.5.02 లక్షల హుండీ ఆదాయం

కొత్తగూడెం టౌన్, మార్చి 3- ప్రభాతవార్త:



కొత్తగూడెం పట్టణంలో వెలసియున్న శ్రీ విజయ విఘ్నేశ్వర స్వామివారి దేవస్థానములో శ్రీ స్వామివారికి భక్తులు మొక్కుబడిగా సమర్పించిన కానుకల హుండీలను సోమవారం లెక్కింపు నిర్వహించారు. దేవాలయ ప్రాంగణంలో విప్పి, లెక్కించగా రూ. 5,02,467 వచ్చినట్లు ఆలయ ఈవో రజినికుమారి తెలిపారు. ఆలయ సిబ్బంది, భక్తులు పాల్గొని లెక్కింపు చేశారు. 18.06.2024 నుండి 03.03.2025 తొమ్మిది(09)నెలలలో వచ్చిన కానుకలు లెక్కించడం జరిగింది. ఈ కార్యక్రమములో ఆలయ కార్యనిర్వహణాధికారి యన్. రజనీ కుమారి, శ్రీ నీలకంటేశ్వర స్వామి దేవస్థానం కార్యనిర్వహణాధికారి జి.సుదర్శన్, ఆలయ అర్చకులు, సిబ్బంది మరియు సేవాసమితి వారు పాల్గొన్నారు.

# విలేకరి యాకుబ్ జ్యూస్ స్టాల్ ప్రారంభించిన ఎస్సై రమణా రెడ్డి

లక్ష్మీదేవిపల్లి, మార్చి 3- ప్రభాతవార్త:



యువత ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఎదురు చూడకుండా స్వయం ఉపాధి కొరకు నూతన వ్యాపారాలు ప్రారంభించడం శుభ పరిణామమని లక్ష్మీదేవిపల్లి ఎస్సై రమణారెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని సంజయ్‌నగర్ పరిధిలో గల జాతీయ రహదారిపై విలేకరి యాకుబ్ పాషా(బడే) స్వశక్తితో ఏర్పాటు చేసుకున్న జ్యూస్ స్టాల్ ను ప్రారంభించి, వ్యాపారం దిన దినాభివృద్ధి సాధించి మంచి లాభాలు రావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీదేవిపల్లి మండల యూత్ ప్రెసిడెంట్ జాలరపు ఈశ్వర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు జక్కపల్లి ప్రసాద్, బిల్లా, తాహెర్, సజ్జు, విజయ్, రాజు, మతిన్, విలేఖరి శ్రీను, మెట్రో రాందాస్, డీసీఎం రమేష్, బొమ్మసాని సర్వేశ్వరరావు, దిల్లు, తదితరులు పాల్గొన్నారు.

# వినూత్న సేవలు అందించేందుకు విద్యుత్ ప్రజావాణి

లక్ష్మీదేవిపల్లి, మార్చి 3- ప్రభాతవార్త:

విద్యుత్ వినియోగదారులందరికి మరింత చేరువై వారికి వినూత్న సేవలు అందిస్తున్నామని ఇందులో భాగంగా 'విద్యుత్ ప్రజావాణి' కార్యక్రమం చేపట్టామని భద్రాద్రి కొత్తగూడెం సర్కిల్ సూపెరింటెండింగ్ ఇంజనీర్ జి.మహెందర్ స్పష్టం చేశారు. వినియోగదారుల ఫిర్యాదులను తీసుకొని వాటిని సకాలంలో పరిష్కరించేందుకు ప్రతి సోమవారం "విద్యుత్ ప్రజావాణి" నిర్వహించనున్నట్లు తెలిపారు. 2024 జూన్ 17న ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని తెలిపారు. వినియోగదారుల ఫిర్యాదుల పరిష్కరించడానికి అన్ని సర్కిల్, డివిజన్, సెక్షన్ ఆఫీస్‌లలో అమలు చేస్తున్నామని తెలిపారు. వినియోగదారుల విద్యుత్ సమస్యలు ప్రధానంగా విద్యుత్ బిల్లుల సమస్యలు, మీటర్ల సమస్యలు, విద్యుత్ సరఫరాలో హెచ్చు తగ్గులు, క్యాటగిరి మార్పు, పేరు మార్పు ప్రమాధ భరింతగా ఉన్న స్థంబాలు తదితర విద్యుత్ ఫిర్యాదుల సమస్య తీవ్రతను బట్టి అప్పటికప్పుడే లేదా సమయం తీసుకొని పరిష్కరించడానికి దోహద పడుతుందని తెలిపారు. అలాగే వారితో సత్‌సంబంధాలు మరింత మెరుగు పడుతాయని అన్నారు. ఇప్పటి వరకు "విద్యుత్ ప్రజావాణి" లో 676 ఫిర్యాదులు రాగా, 624 పరిష్కరించామని తెలిపారు. ఇట్టి కార్యక్రమాన్ని విద్యుత్ వినియోగదారుల ఫిర్యాదుల పరిష్కారం కొరకు సర్కిల్ పరిధిలోని అన్ని ముఖ్య కార్యాలయాల్లో అనగా సర్కిల్ ఆఫీస్, డివిజన్ ఆఫీస్ , ఈఆర్వో , సబ్ డివిజన్ ఆఫీస్, సెక్షన్ ఆఫీస్ లలో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. డివిజన్ ఆఫీస్, ఈఆర్వో, సబ్ డివిజన్ ఆఫీస్, సెక్షన్ ఆఫీస్ లలో "ప్రతి సోమవారం "ఉదయం 10 గంటల నుండి ఒంటి గంట వరకు మరియు సర్కిల్ ఆఫీస్ లో అదే రోజు సమయం మధ్యాహ్నం 3 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఫిర్యాదులు చేయవచ్చని తెలిపారు.




చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్

# ఎస్సీ కార్పొరేషన్ రుణాలను వెంటనే మంజూరు చేయాలి

కొత్తగూడెం టౌన్, మార్చి 3- ప్రభాతవార్త:



ఎస్సీ కార్పొరేషన్ రుణాలు మంజూరు చేయడంతో పాటు, కొత్త రుణాల కోసం షెడ్యూలు విడుదల చేయాలని జాతీయ మాల మహానాడు జిల్లా అధ్యక్షులు తోటమల్ల రమణమూర్తి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు జిల్లా కేంద్రమైన కొత్తగూడెం నియోజకవర్గ పరిధిలో చుంచుపల్లి, నెహ్రూ బస్తీ, బర్మా క్యాంప్, బాబు క్యాంప్, రామవరం, విద్యానగర్ కాలనీ లో సోమవారం విస్తృతంగా పర్యటించి పలువురు ప్రముఖులను కలుసుకొని సంఘం బలోపేతం పై చర్చించారు. ఈ సందర్భంగా కొత్తగూడెంలో నియోజకవర్గ అధ్యక్షులు గుడివాడ రాము అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... జాతీయ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్, జాతీయ కార్యదర్శి, జిల్లా ఇన్ ఛార్జ్ అసోద భాస్కర్ ఆదేశాల మేరకు జిల్లాలో జాతీయ మాల మహానాడు ను బలోపేతం చేయడంతో పాటు, సంస్థాగత నిర్మాణాన్ని క్షేత్రస్థాయిలో పటిష్టం చేయడానికి కృషి చేస్తున్నట్లు ఆయన తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో దళితులు ఐక్యతగా ఉండి పంజాబ్, తమిళనాడు రాష్ట్రాల తరహా 20 శాతం రిజర్వేషన్లు పెంచుకునేలా కృషి చేయాలని కోరారు. అలాగే జిల్లాలో అర్హులైన దళితులకు ఎస్సీ కార్పొరేషన్ ద్వారా రుణాలు మంజూరు చేయాలని, గతంలో దరఖాస్తు చేసుకున్న వారందరికీ రుణాలు మంజూరు చేయడంతో పాటు కొత్త రుణాలు మంజూరు చేయడం కోసం షెడ్యూలు ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం దళిత బంధు అమలు చేస్తున్నామని చెప్పి కార్పొరేషన్ రుణాల లబ్ధిదారులను నిర్లక్ష్యం చేసిందని విమర్శించారు. ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం అంబేద్కర్ అభయహస్తం పేరుతో అర్హులైన దళిత కుటుంబానికి 12 లక్షల రూపాయలు మంజూరు చేస్తామని ఎన్నికల్లో హామీ ఇచ్చారని, కానీ నేటి వరకు అమలు చేయకపోవడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. వీటితో పాటుగా అర్హులైన దళిత కుటుంబాలకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జాతీయ మాల మహానాడు సీనియర్ నాయకులు జెట్టి మోహన్, రాజాని దేవయ్య, మాజీ ఎంపీటీసీ కేడెం రాము, జెంజర్ల కృష్ణ( జె కె ), పండుగ రాజేశ్వరరావు, మెల్లం పురుషోత్తం, బట్టు శ్రీనివాసరావు, తాటూరి ఈశ్వరయ్య, చుంచుపల్లి మండల అధ్యక్షులు తోకల పెద్దిరాజు తదితరులు పాల్గొన్నారు.

# టీపీసీసీ రాష్ట్ర లీగల్ సెల్ కన్వీనర్‌గా యుగంధర్ నియామకం

కొత్తగూడెం టౌన్, మార్చి 3- ప్రభాతవార్త:



తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) రాష్ట్ర లీగల్ సెల్ కన్వీనర్‌గా యువ న్యాయవాది యాస యుగంధర్ నియమితులయ్యారు. ఈ నియామకాన్ని రాష్ట్ర లీగల్ సెల్ కమిటీ చైర్మన్ పొన్నం అశోక్ గౌడ్ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. యుగంధర్ నియామకంపై భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ లీగల్ చైర్మన్ వెల్లంకి వెంకటేశ్వరరావు, న్యాయవాదులు మహమ్మద్ సాధిక్ పాషా, తోట మల్లేశ్వరరావు, ఎర్రపాటి కృష్ణ, గడిపల్లి మహేష్, వేల్పుల సుధాకర్, మారపాక రమేష్, లక్కినేని సత్యనారాయణ, పిట్టల రామారావు, మేకల దేవేంద్ర, ఉప్పుశెట్టి సునీల్ కుమార్, డి.సమంత్, ఎస్.కె. అంకుష్ పాష, వడ్లకొండ హరి ప్రసాద్, మెండు రాజమల్లు, ద్నూడ మురళీకృష్ణ, తదితరులు అభినందనలు తెలిపారు.

## బక్కులుతో ముచ్చటించిన మంత్రి తుమ్మల

ములకలపల్లి, మార్చి 3 ప్రభాతవార్త:

మండలంలోని సత్యంపేటలో మాజీ ఎంపిపి సడియం బక్కులు దంపతులతో తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణలు కొద్దిసేపు ముచ్చటించారు. సోమవారం మండల పర్యటనలో ఉన్న వారు మార్గమధ్యలో సత్యంపేట గ్రామంలో మాజీ ఎంపిపి బక్కులు దంపతులను పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితులపై ఆరా తీశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 80ఏళ్ళ వయసులో బక్కులు ఊరికి డ్రైన్ కావాలని అడుగుతున్నారని పక్కనే ఉన్న ఖమ్మం జిల్లా పార్టీ అధ్యక్షులు ప్రసాద్‌కి, గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరావుకి చెప్తూ బక్కులు గొప్ప గుణాన్ని తెలియజేశ్వారు. అనంతరం ఎమ్మెల్యే జారెతో గ్రామానికి కావల్సిన సదుపాయాలు ఏర్పాటు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ములకలపల్లి మండల కాంగ్రెస్ నాయకులు సురభి, రాజేష్, వెంకటేష్ తదితరులు ఉన్నారు.



## నిరుపేద రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలి

**- ప్రభుత్వ ఆసుపత్రుల్లో అన్ని మౌలిక సదుపాయాలు కల్పించాలి..**

**- జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్**

కొత్తగూడెం కలెక్టరేట్, మార్చి 3 - ప్రభాతవార్త:



జిల్లాలోని అన్ని ప్రభుత్వ ఆసుపత్రిలో అవసరమైన మౌళిక సదుపాయాలన్నీ కల్పించాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరంలో జిల్లా వైద్య విధాన పరిషత్ శాఖ వారి ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అధ్యక్షతన జిల్లాలోని ఆసుపత్రుల ప్రగతిపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ జిల్లాలోని అన్ని ప్రభుత్వ ఆసుపత్రిల లో ఔట్ పేషెంట్, ఇన్ పేషెంట్, స్కానింగ్, రక్త పరీక్షలు, సర్జరీలు డయాలసిస్ మరియు డెలివరీ లపై ఆస్పత్రులు వారీగా ప్రగతిపై ఆసుపత్రుల సూపర్డెంట్ లను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలోని అన్ని ఆసుపత్రులలో పారిశుధ్యం కొరకు అధునాతన యంత్రాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అన్ని ఆసుపత్రులలో ఈ ఎన్ టీ వైద్యం కోసం కావలసిన యంత్ర పరికరాలకు సంబంధించి నివేదికలు అందించాలన్నారు. గత సంవత్సరం అనుభవాలను దృష్టిలో ఉంచుకొని వర్షాకాలంలో ఆసుపత్రుల్లో ఎక్కడైనా లీకేజీ, త్రాగునీటి సమస్య వంటి వాటిని గుర్తించి త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. ఆస్పత్రిలో అవసరమైన వైద్యులు మరియు సిబ్బందిని నియామకానికి తగిన చర్యలు చేపట్టాలని అన్నారు. జిల్లాలోని ఆసుపత్రిలో అభివృద్ధి కొరకు సింగరేణి, ఐ టి సి, కేటీపీఎస్ యు నవభారత్ వంటి పరిశ్రమలు ముందుకొస్తున్నాయని, దానికి తగిన విధంగా సరైన ప్రణాళికలు రూపొందించాలని సూపర్డెంట్ లను ఆదేశించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులు మరియు సిబ్బంది సమయపాలన పాటించి, ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులకు నాణ్యమైన వైద్యం అందించాలన్నారు.సిబ్బంది హాజరు పై ఆకస్మిక తనిఖీలు చేపడతామన్నారు. నర్సింగ్ సూపర్డెంట్లు ప్రజల అవసరాలకు తగ్గట్టుగా సిబ్బందికి డ్యూటీలు వేయాలని అన్నారు. ఆసుపత్రులలో సరిపడా మందులు లేవంటే ఆసుపత్రి ఫార్మసిస్టులు దే బాధ్యత అని అన్నారు. అవసరమైన మందులకు ఎప్పటికప్పుడు ఇండెంట్లు పంపించాలని సూచించారు. ఇండెంట్లు పెట్టిన మందులు రాకపోతే తమ దృష్టికి తీసుకు రావాలన్నారు.ప్రభుత్వ ఆసుపత్రులపై ప్రజలకు నమ్మకం పెంచి డెలివరీ ప్రభుత్వ ఆసుపత్రులలోనే జరిగేలా చర్యలు చేపట్టాలి.ప్రభుత్వ ఆసుపత్రి కివచ్చే పేద రోగుల కు అందించే వైద్య సేవలలో నిర్లక్షియం వహిస్తే ఉపేక్షించేది లేదని కలెక్టర్ స్పష్టం చేశారు.ఈ సందర్భంగా అన్ని విభాగలలో ఉత్తమ ప్రదర్శన కనబరిచిన భద్రాచలం ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బందిని కలెక్టర్ అభినందించారు. ఈ సమావేశంలో డిసిహెచ్ఓ రవిబాబు, జిల్లాలోని అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల సూపడెంట్ లు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## అనుమతులు లేని ఇటుక బట్టీలపై చర్యలు తీసుకోవాలి



ములకలపల్లి, మార్చి 3 ప్రభాతవార్త:

ఏజెన్సీ లో ఎటువంటి అనుమతులు లేకుండా ఇటుక బట్టీలు నడిపిస్తున్న యాజమాన్యంపై వెంటనే చర్యలు తీసుకోవాలని సిఐటియు మండల కన్వీనర్ నిమ్మల మధు డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయం ముందు నిరసన తెలిపి తహశీల్దార్ పుల్లారావుకు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని రాజుపేటకాలనీశివారు వాగు సమీపంలో విచ్చలవిడిగా ఎలాంటి అనుమతులు లేకుండా ఇటుక బట్టీలు నడిపిస్తున్నారని, ఇటుకల తయారీ కాల్చేపొగ దుమ్ము, దూళి కారణంగా కాలుష్యం ఏర్పడి ప్రజలు రహదారిపై వచ్చే వాహనదారులు అనారోగ్యాల బారిన డుతున్నారని అన్నారు. అంతేకాకుండా మైనర్ కార్మికులతో పనులు చేపించుకుంటూ వారి శ్రమను దోచుకుంటున్నారని, అడవిలో కలపను ఇటుక బట్టీలు కాల్చడానికి ఉపయోగిస్తున్నారని కావున యాజమాన్యంపై తక్షణం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అటవీ అధికారులు వెంటనే స్పందించి అక్రమ కలపను స్వాధీనం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గడ్డం వెంకటేశ్వర్లు, కీసరి వీరభద్రం, మడకం రమేష్, కోండ్రు రాజులు, రాము తదితరులు పాల్గొన్నారు.

## సాగర్ కాలువలోకి గోదావరి జలాలు

**- రాష్ట్రంపై కేంద్రం సవతి తల్లి ప్రేమ చూపిస్తుంది**

**- మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**

ములకలపల్లి, మార్చి 3 ప్రభాతవార్త:



సీతారామ ప్రాజెక్టు ద్వారా సాగర్ కాలువలోకి గోదావరి జలాలను కలపనున్నట్లు తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు. సోమవారం ములకలపల్లి మండలంలోని సీతారామ పంప్ హౌజ్ పూసుగూడెం, హెడ్ రెగ్యులేటర్ కమలాపురం సందర్శించిన తుమ్మల అనంతరం మీడియాతో మాట్లాడారు. గోదావరి జలాలను కృష్ణ జలాలతో కలపడం బృహత్తర కార్యక్రమం అని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో రూ.8వేల కోట్లతో మొదలైన ఈ ప్రాజెక్టు 100 కిలోమీటర్ల పొడవైన కాలువ నిర్మాణంతో పాటు మూడు పంప్‌హౌజ్‌లను పూర్తి చేసుకొని లక్ష ఎకరాలకు సాగునీరు అందించేందుకు సిద్ధంగా ఉందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం పనులు చకచక సాగుతున్నాయన్నారు. సీతమ్మ సాగర్ నిర్మాణానికి కేంద్రం అనుమతులు ఇవ్వాలన్నారు. ఈ ప్రాజెక్టు నిర్మాణం పూర్తి అయితే 300ల మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తితో పాటు ఉమ్మడి ఖమ్మం జిల్లాలో రైతుల భూములకు నీరందించేందుకు వీలౌతుందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంపై కేంద్రం సవతి తల్లి ప్రేమ చూపిస్తుందని నీటి ప్రాజెక్టులపై నిర్లక్ష్య ధోరణితో ఉందన్నారు. జాతీయ రహదారులకు నిధులు ఇవ్వకుండా ఇబ్బంది పెట్టడం, పాండురంగాపురం నుండి భద్రాచలానికి రైల్వేలైన్ విషయంలో సహకరించలేదన్నారు. కొత్తగూడెం విమానాశ్రయం విషయంలో స్పందించం లేదని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తాండ్ర ప్రభాకర్‌రావు, పర్వతనేని అమర్‌నాధ్, బాల అప్పారావు, బత్తుల అంజి, అడపా నాగేశ్వరావు, కరుటూరి కృష్ణ, గుంపుల రవితేజ, మంగపతి తదితరులు పాల్గొన్నారు.




## ఇంటర్ పరిక్ష కేంద్రల వద్ద 144 సెక్షన్

**- పరీక్షలు ముగిసేంతవరకు జిరాక్స్ సెంటర్లు మూసివేయాలి**

**- సీఐ ఇంద్రసేనారెడ్డి**

చంద్రుగొండ ప్రభాతవార్త :



ఇంటర్ పరిక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేస్తున్నట్లు జూలూరుపాడు సర్కిల్ ఇన్ స్పెక్టర్ ఎ ఇంద్రసేనారెడ్డి తెలిపారు. సోమవారం చంద్రుగొండ పోలీస్ స్టేషన్ లో సబ్ ఇన్స్ స్పెక్టర్ శివరామకృష్ణ తో కలిసి విలేకరుల సమావేశంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ఇంటర్ పరిక్షలను దృష్టిలో పెట్టుకొని జిల్లా ఉన్నతాధికారులు, విద్యాశాఖ అధికారుల ఆదేశాల మేరకు పరిక్ష కేంద్రల వద్ద 144 సెక్షన్ అమలు చేయడం జరిగిందన్నారు. బయట వ్యక్తులు ఎవరు పరీక్షా కేంద్రాల వైపు రావటం నిషేధించడం జరిగిందన్నారు. అలాగే పరిక్షల సమయం ముగిసే అంతవరకు జిరాక్స్ సెంటర్లు మూసివేయాలని సూచించారు. పరిక్ష సమయం ముగిసినా తర్వాత జిరాక్స్ సెంటర్లు ఓపెన్ చేసుకోవచ్చని తెలిపారు. ఈ ఆంక్షలు ఇంటర్ పరీక్షలు ముగిసేంతవరకు ఉంటాయని తెలిపారు. కావున ప్రతి ఒక్కరు పోలీసు వారి ఆదేశాలను పాటించాలని సూచించారు.

## ఇంటర్ పరీక్షలకు కేజీబీవీ కళాశాలలో సర్వం సిద్ధం

**- విద్యార్థులు సమయానికి కళాశాలకు చేరుకోవాలి**

**-ఎగ్జామ్ నిర్వహణ సూపర్డెంట్ వి.కవితా**

చంద్రుగొండ ప్రభాతవార్త

చంద్రుగొండ కస్తూర్బా గాంధీ జూనియర్ కళాశాలలో నిర్వహించనున్న ఇంటర్ పరీక్షలకు సర్వం సిద్ధం చేసినట్లు పరీక్షల నిర్వహణ సూపర్డెంట్ వి కవిత తెలిపారు. ఈ సందర్భంగా ఆమె సోమవారం ఓ పత్రిక ప్రకటన విడుదల చేశారు.. ఈనెల 5వ తేదీ నుంచి 22వ తేదీ వరకు చంద్రుగొండ కేజీబీవీ జూనియర్ కళాశాలలో ఇంటర్ పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇంటర్ మొదటి సంవత్సరంలో 268 మంది విద్యార్థులు, ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో 214 మంది విద్యార్థులు పరీక్షలు రాయబోతున్నట్లు తెలిపారు. ఈ పరీక్షా కేంద్రంలో చంద్రుగొండ కేజీబీవీ పాఠశాల విద్యార్థులు 82 మంది ఎస్ కే యం జూనియర్ కాలేజీ విద్యార్థులు, అలాగే అన్నపురెడ్డిపల్లి మండలంలోని కస్తూర్బా గాంధీ కళాశాల విద్యార్థులు 88, సోషల్ వెల్ఫేర్ 108, బీసీ వెల్ఫేర్ 85, ట్రైబల్ వెల్ఫేర్ 90, మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతున్నట్లు తెలిపారు. ఈ పరీక్షలు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు. కావున విద్యార్థులందరూ ఉదయం 8:30 గంటల లోపు పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని తెలిపారు.



# మిథిలా స్టేడియం మాదిరిగానే జమలాపురంలోనూ...

(ఎర్రుపాలెం-ప్రభాతవార్త):

భద్రాచలం రామాలయంలోని మిథిలా స్టేడియం మాదిరిగానే తెలంగాణ తిరుపతిగా ప్రసిద్ధిగాంచిన జమలాపురం శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలో అలివేలుమంగ, పద్మావతి సమేత వేంకటేశ్వరస్వామి కల్యాణాన్ని వైభవంగా నిర్వహించేందుకు వకుళ మాత(కల్యాణమండపం) స్టేడియం నిర్మాణానికి స్థానికులు కేఎస్ఆర్ గ్రానైట్స్ అధినేత తుళ్లూరు కోటేశ్వరరావు, నిర్మలకుమారి దంపతులు పూనుకున్నారు. భారీ వ్యయంతో వకుళమాత స్టేడియాన్ని నిర్మించారు. ఈనెల ఏడోతేదీన దీన్ని ప్రారంభించనున్నారు. 2019 ఏప్రిల్ ఆరోతేదీన ఆలయ ప్రాంగణంలో మండపం నిర్మాణ పనులను హంపి పీఠాధిపతి శ్రీవిద్యారణ్యభారతీస్వామి ఆధ్వర్యంలో ప్రారంభించారు. స్టేడియం నిర్మాణానికి సుమారు రూ.ఐదుకోట్లపైగా వెచ్చించినట్లు సమాచారం.



స్టేడియంలో ఏటా శ్రీవారి వసంత నవరాత్రోత్సవాల్లో భాగంగా శ్రీవారు, అమ్మవార్ల కల్యాణం జరపనున్నారు. మిగతా రోజుల్లో భక్తులు సేదతీరేలా ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ ప్రాంతంలో శతాబ్దపు అద్భుత నిర్మాణంగా పేరొందనున్న జమలాపురం శ్రీవారి కల్యాణ మండపం(వకుళమాత స్టేడియం) ప్రారంభోత్సవానికి సర్వాంగ సుందరంగా ముస్తాబు చేస్తున్నారు.

### - ఏడున వకుళమాత స్టేడియం ప్రారంభం...

వకుళమాత స్టేడియాన్ని ఈనెల ఏడోతేదీ ఉదయం ప్రారంభించనున్నారు. మధ్యాహ్నం 12గంటలకు తిరుమల తిరుపతి దేవస్థానం వేదపండితుడు జూనూతుల త్రివేదిశర్మ బ్రహ్మత్వంలో శాంతి కల్యాణం జరుగనుంది. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. ఈ



### - వకుళమాత స్టేడియం నిర్మించటం ఆనందంగా ఉంది

### - తుళ్లూరి కోటేశ్వరరావు, నిర్మలకుమారి దంపతులు

జమలాపురం శ్రీ వేంకటేశ్వరస్వామి కల్యాణాన్ని నిర్వహించేందుకు వకుళమాత స్టేడియం నిర్మించటం ఆనందంగా ఉంది. మధ్యలో కల్యాణ వేదిక, చుట్టూ భక్తులు కూర్చునేలా మండపాన్ని నిర్మించటం జరిగింది. మున్ముందు రోజుల్లో తెలంగాణ తిరుపతి జమలాపురం శ్రీవారి కల్యాణమంటే వకుళమాత స్టేడియం గుర్తొచ్చేలా నిర్మించాలని, కల్యాణాన్ని మహోత్సవంగా జరపాలని, నిర్మాణంలో ఎక్కడా రాజీ పడకుండా భారీ వ్యయంతో స్టేడియం నిర్మాణాన్ని పూర్తిచేశాం.






# వ్యవసాయ భూములను పరిశీలించిన వ్యవసాయ శాఖ అధికారులు

బోనకల్, ప్రభాతవార్త :

మండల పరిధిలోని ఆళ్లపాడు గ్రామంలోని సాగర్ కెనాల్ కింద ఉండే వ్యవసాయ భూములను వ్యవసాయ సహాయ సంచాలకులు , మధిర మండల వ్యవసాయ అధికారి , నీటిపారుదల శాఖ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులు కలిసి సోమవారం పరిశీలించారు. సాగర్ ఆయకట్టు పరిధిలో గల రైతులందరూ అధికారులతో మాట్లాడారు. గ్రామ రైతులు ప్రస్తుతం ఎటువంటి సమస్య లేదని అధికారులకు తెలిపారు. రెండు మూడు రోజుల్లో సాగర్ కాలువ నీటిని అందించాలని రైతులందరూ అధికారులను కోరారు. ఈ సందర్భంగా మధిర వ్యవసాయ సహాయ సంచాలకులు విజయ్ చంద్ర మాట్లాడుతూ... ఆయిల్ ఫామ్ సాగులో ఉపయోగాల గురించి రైతులకు వివరించారు. ప్రభుత్వం ఆయిల్ ఫామ్ సాగుకు అందిస్తున్న ప్రోత్సాహకాల గురించి రైతులకు తెలియజేశారు. అదేవిధంగా ప్రస్తుత పంటలలో ఎరువుల వాడకం గురించి, సేంద్రీయ ఎరువుల ఉపయోగాల గురించి రైతులకు వివరించారు.



# కోలాటం లో ప్రథమ బహుమతి

మధిర మార్చి 3 ప్రభాతవార్త :

ఖమ్మం లో ఆదివారం జరిగిన కరుణగిరి మేరీ మాత ఉత్సవాల్లో భాగంగా కోలాటాల పోటీలు జరిగినాయి .ఈ కోలాటం పోటీల్లో 25 టీములు పాల్గొనగా అందులో మధిర విచారణలోని మాటూరుపేట ఆర్ సి ఎం చర్చి వేళ్లంగిని మాత బృందం మొదటి బహుమతి రూ. 10 ,116లు గెలుపొందింది. ఈ కోలాటం ముత్తమాల వెంకటేశ్వర్లు ఈటీం కి లీడర్ గా వ్యవహరించారు.



# నేటి నుండి ఇసుక కోసం డీడీలు తీసుకోవచ్చు

ముదిగొండ ప్రభాతవార్త :



ముదిగొండ మండల పరిధిలోని గంధసిరి పెద్దమండవ మున్నేరు వాగు నుండి ఇసుక తోలుకునేందుకు కూపన్లు ఇస్తామని ముదిగొండ ఎమ్మార్వో సునీత ఎలిజిబెత్ ఒక ప్రకటనలో తెలిపారు. కూపను కావలసినవారు బ్యాంకులో 1500 చెల్లించి డిడి ని తాసిల్దార్ కార్యాలయంలో అందజేసి కూపన్ తీసుకోవాలని. రోజుకు ఒక ట్రాక్టర్ కు ఒక ట్రక్కు ఇసుక తోలుకునేందుకు ఒక కూపన్ మాత్రమే జారీ చేయడం జరుగుతుందని తెలిపారు. ఇదే అదునుగా చేసుకొని అక్రమార్కులు అక్రమ ఇసుక రవాణా చేపెడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అక్రమార్కులను హెచ్చరించారు.

# చీకటి కార్తీక్‌కు ఘన సన్మానం

చుంచుపల్లి, మార్చి 3 – ప్రభాతవార్త:



యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు చీకటి కార్తీక్‌ను లక్ష్మీదేవిపల్లి మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు జల్లారపు ఈశ్వర్ ఆధ్వర్యంలో యువత మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకే అందించి, శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా చీకటి కార్తీక్ మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి రాష్ట్ర ఐవైసి అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డి, పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, సారథ్యంలో ప్రతి ఒక్క కార్యకర్త సైనికులు లాగా పనిచేయాలని చెప్పారు. జిల్లా అధ్యక్షులు చీకటి కార్తీక్ అధ్యక్షతన మండలంలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడంతో పాటుగా, తెలంగాణ రాష్ట్రంలో ఇందిరమ్మ ప్రభుత్వం అందిస్తున్న పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తామని జల్లారపు ఈశ్వర్ అన్నారు. ఆయన వెంట జల్లారపు నిరంజన్, నవీన్ కృష్ణ, శేఖర్, శివ, రవి, ఈశ్వర్, గణేష్, తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు గోల్డ్ మెడల్

ముదిగొండ ప్రభాతవార్త :




ప్రభుత్వ పాఠశాలలో చదువుతూ ఆటల్లో ప్రతిభ కనబరిచి గోల్డ్ మెడల్ సాధించిన విద్యార్థులు ముదిగొండ మండలంలోని యడవల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న చెరుకుపల్లి భవ్య, బండారి శ్రావణి, ఏడవ తరగతి చదువుతున్న యరకల లలిత, మార్చి రెండవ తారీకు ఆదివారం నా ములుగు జిల్లా మేడారంలో జరిగిన ఏడవ బెస్ట్ లెవెల్ సోటోకాన్ కరాటే ఛాంపియన్షిప్ లో గోల్డ్ మెడల్ సాధించారు. వీరికి ట్రైనింగ్ ఇచ్చిన రామకృష్ణ మాస్టర్, గోల్డ్ మెడల్ సాధించిన విద్యార్థులను ప్రధాన ఉపాధ్యాయులు నాగలక్ష్మి ఉపాధ్యాయులు గ్రామస్తులు అభినందించారు.

# ఎర్రుపాలెం, ముదిగొండ మండలాలకు 50 పడకల ఆసుపత్రు లు మంజూరు

### - డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు కృషితో జీవో విడుదల

మధిర మార్చి3 ప్రభాతవార్త :



మధిర నియోజకవర్గం పరిధిలోని ముదిగొండ, ఏర్రుపాలెం మండల కేంద్రాల్లో కొత్తగా 50 పడకల ఆసుపత్రులు మంజూరు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం సోమవారం ఉత్తర్వులు విడుదల చేసింది. డిప్యూటీ సీఎం మధిర శాసనసభ్యులు మల్లు భట్టి విక్రమార్క గారి కృషితో నియోజకవర్గంలో అన్ని మండలాల ప్రజలకు పూర్తిస్థాయిలో వైద్య సేవలు అందుబాటులో రావాలన్న ఆశయ లక్ష్యంలో భాగంగా ఈ ఉత్తర్వులు విడుదల కావడం పట్ల మండలాల ప్రజల్లో హర్షతిరేకాలు వ్యక్తం అవుతున్నాయి. ఒక్కో ఆసుపత్రికి రూ.22 కోట్ల రూపాయల అంచనా తో నిర్మాణం చేపట్టనున్నారు.

### - నెరవేరనున్న దశాబ్దాల కల

నియోజకవర్గ పరిధిలో అత్యవసర వైద్య సేవలు అందుబాటులో లేకపోవడంతో ప్రజలు ఖమ్మం లేదా విజయవాడ ప్రాంతాలకు వైద్య సేవల కోసం వెళ్లాల్సిన పరిస్థితి ఉంది. ప్రస్తుతం మంజూరైన ఆస్పత్రుల నిర్మాణం పూర్తి అయితే నిపుణులైన వైద్యులు వైద్య సేవలు అందుబాటులోకి రానున్నాయి. మధిర నియోజకవర్గ కేంద్రంలో వంద పడకల ఆసుపత్రి నిర్మాణం పూర్తి కాగా, అన్ని మండల కేంద్రాల్లో ప్రాథమిక వైద్య కేంద్రాలు అందుబాటులో ఉన్నాయి. ప్రాథమిక వైద్యశాలలు అప్గ్రేడ్ కానుండడం తో ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలు నియోజకవర్గ పరిధిలోని అన్ని ప్రాంతాల ప్రజలకు భవిష్యత్తులో అందుబాటులోకి రానున్నాయి.

# మృత్యుంజయ... నీపై ఆధిపత్యగోలెలాఅయ్యా..

**-భక్తి దాత ముసుగులో ఆలయం పై ఆధిపత్యం**
**-నెల రోజులుగా అర్చకుని పై చిందులు, ఆరోపణలు**
**-అంతా నేను చెప్పింది వినాల్సిందే అంటూ హుకుం**
**-ఎండోమెంట్ అధికారులను, ప్రజాప్రతినిధులను ఇబ్బంది పెడుతున్న వైనం**
**-తక్షణమే ఆలయ పరిస్థితులను ప్రక్షాళన చేయాలని కోరుతున్న భక్తులు**

**మధిర మార్చి 3 ప్రభాతవార్త :**

కాశీ పవిత్రత కలిగిన ప్రదేశంగా పూజలు అందుకుంటున్న మహిమాన్విత శ్రీ మృత్యుంజయ స్వామి ఆలయం పై కొంతమంది వ్యక్తుల ఆధిపత్యం కొనసాగుతోంది. గడిచిన మూడేళ్లుగా ఆలయానికి ధర్మకర్తల మండలి నీ ఏర్పాటు చేయకపోవడంతో కొంతమంది వ్యక్తులు ఆలయం లో ఇష్టారీతిన వ్యవహరిస్తూ ఆలయ వ్యవహారాల్లో పూజాధికాల నిర్వహణ అంశాలలో జోక్యం చేసుకుంటూ పెత్తనం చేస్తున్న తీరుపై గడిచిన కొంతకాలంగా విమర్శలు వెలువెత్తుతున్నాయి. ఇదిలా ఉండగా అప్రకటిత చైర్మన్గా తనకు తాను చెప్పుకుంటూ ఆలయంలో ప్రతి విషయంలో జోక్యం చేసుకుంటూ అధికారులకు ఇబ్బందులను గుర్తిస్తున్న పరిస్థితి. దీనితోపాటు ఆలయ అర్చకులు తాను చెప్పినట్లు వినడం లేదంటూ అతనిపై దుర్భాషలు ఆడుతూ అసలు అతనికి మంత్రాలే రావంటూ ప్రచారాలు చేయడం దీనికి కొంతమంది భక్తుల ముసుగులో ఉన్న వ్యక్తులు వంత పాడుతూ ఆగమ శాస్త్ర విధానాలకు భిన్నంగా స్వామివారి కైంకర్యాలను రుద్రాభిషేకాలను అభిషేకాలను వారు నిర్దేశించిన సమయాలలో చేపట్టాలంటూ జులం ప్రదర్శించడం కొనసాగుతూ వస్తుంది. ఎన్నికల కోడ్ నేపథ్యంలో ఆలయానికి ధర్మకర్తల కమిటీని నియమించకపోవడంతో ఇటీవల జరిగిన మహాశివరాత్రి ఉత్సవాల నిర్వహణ ఏర్పాట్ల బాధ్యత ఆలయ ఇఒ, మండలంలోని తాసిల్దార్ నేతృత్వంలోని పోలీస్ మున్సిపాలిటీ ఎలక్ట్రిసిటీ వైద్య, అగ్నిమాపక శాఖల అధికారుల సమన్వయ



కమిటీ పర్యవేక్షణలో నిర్వహించారు. ఈ వ్యవహారాల్లో అధికార పార్టీకి సంబంధించి నాయకులు కూడా ఎవరు ఈ వ్యవహారాల్లో జోక్యం చేసుకోకపోగా, ఆలయ పున: నిర్మాణంలో దాతగా ఉన్న ఒక వ్యక్తి తనకు తానుగా నెల రోజులుగా తనను కాంగ్రెస్ పార్టీ కి చెందిన ముఖ్య నాయకులు ఆలయ పర్యవేక్షణ వ్యవహారాలు చూసుకోమన్నారంటూ ఆలయంలో ప్రతి విషయంలో జోక్యం చేసుకోవడంతో పాటు ఆలయానికి వచ్చిన భక్తులకు ఆశీర్వాదాలు ఇవ్వరాదని అక్షంతలు వేయరాదని, అర్చకునికి సంభావన సమర్పించరాదని పేర్కొంటూ హడావుడి చేసి భక్తుల ఆధ్యాత్మిక మనోభావాలను దెబ్బ చేసే విధంగా వ్యవహరించిన తీరు విమర్శల పాలయింది. ఇదిలా ఉండగా, మహాశివరాత్రి నాడు స్వయంగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క సతీమణినందిని దంపతులు స్వామివారికి ప్రత్యేక పూజలు చేసి వేద ఆశీర్వాదం అనంతరం అర్చకులకు సంభావన సమర్పించడం ఇక్కడ గమనించాల్సిన అంశం. అయినప్పటికీ సదరు నియంత వ్యక్తి తన ఆదేశాలను అమలు చేయాలని పట్టుబట్టడంతో మహాశివరాత్రి పర్వదినం నాడు స్వామివారి దర్శనం దక్కిందే తప్ప అర్చకులు ఆశీర్వాదాలు లభించకపోవడం గమనించాల్సిన అంశం. ఎండోమెంట్ శాఖ అసిస్టెంట్ కమిషనర్ కూడా తలొగ్గక తప్పలేదు. ఇతని మానసిక దౌర్భల్య స్థితితో మనోవేదనకు గురైన అర్చకులు ఆవేదనతో కన్నీటి పర్యంతం కావడం చూసిన భక్తులు అధికారుల తీరుపై విమర్శలు చేశారు. "విడవమంటే పాము కోపం కరువమంటే కప్ప కోపం"అన్న రీతిలో అధికారులు కూడా డిప్యూటీ సీఎం నియోజకవర్గం కావడం, పవిత్ర ప్రదేశంలో ప్రత్యేకించి మహాశివరాత్రి ఉత్సవాల నిర్వహణ ఏర్పాట్ల సందర్భంగా జరుగుతున్న తీరు బయట ప్రపంచానికి తెలవకూడదన్న ఆలోచనతో ఆవేదనను దిగమింగుకున్నారనేది యదార్థం.

**-ఆలయం మాదే నేను చెప్పిందే వేదం**

మృత్యుంజయ స్వామి ఆలయం తామే కట్టించామని, దీనిపై తమకే హక్కు ఉన్నదని నేను చెప్పిందే వేదం అంటూ వ్యవహరిస్తున్న వారి సంఖ్య పదులకు పైగానే ఉంటుంది. మహిమాన్విత ఆలయంగా ప్రసిద్ధి చెందడంతో మహాశివుని స్పర్శ దర్శనం తో దర్శించుకుని పూజలు చేసేందుకు ఆలయానికి వచ్చే భక్తులకు ఆలయ ప్రాంగణంలో కొంతమంది వ్యక్తులు వ్యవహరించే తీరు మానసిక శాంతిని పొందడం కంటే మరో మారు ఆలయానికి రాకుండా ఉండటమే మేలు అన్న రీతిలో పరిస్థితులు కొనసాగుతున్నాయనేది భక్తుల నుండి వెలువెత్తుతున్న నా వేదనపు విమర్శలు. కొంతమంది భక్తి ముసుగులో దాతల ముసుగులో ఆలయం పై ఆధిపత్యాన్ని చెలాయిస్తూ ఎండోమెంట్ నిబంధనలను తుంగలో తొక్కుతూ, ఆలయ వైదిక సాంప్రదాయాలకు తిలోదకాలు ఇచ్చి వ్యవహరిస్తున్న తీరు భక్తులకు ఆశనిపాతంగా మారింది. అలాగే ఆలయంలో అర్చకులు సమయపాలన పాటించకపోవడం, ఉపాలయాల్లో కనీసం నైవేద్యం పెట్టే పరిస్థితి కూడా లేకుండా పోవడం, ఎవరో ఒకరు ఇస్తే తప్ప స్వామి వారికి ప్రసాదాలు చేసి భక్తులకు పంచే పరిస్థితి లేకపోవడం ఇక్కడి ఆధిపత్య పోకడల వ్యవహారాలకు అంది వచ్చిన కారణంగా మారింది. ఆలయ పరిస్థితులపై ఎండోమెంట్ అధికారులు కూడా ప్రజా ప్రతినిధుల ముఖ్య అనుచరులుగా ఉన్న కొంతమంది నాయకుల వ్యవహార తీరు వారి హుకుం లు అమలు చేయడం తప్ప మరో దారి లేదన్న రీతిలో ఇన్చార్జి బాధ్యతలు నిర్వహిస్తుండడం జరుగుతూ వస్తుంది. రాజకీయాలకతీతంగా అందరిది గా ఉన్న శ్రీమృత్యుంజయ స్వామి ఆలయంలో కొంతమంది చీడపురుగులు రాజకీయ రంగులు తమకు తానే పులుముకుంటూ సామాన్య భక్తులకు కూడా శివయ్యను దూరం చేసే దిశగా చేస్తున్న పరిస్థితులు తీవ్ర విమర్శలుగా మారుతున్నాయి అంటే అతిశయోక్తి కాదేమో...ఇప్పటికైనా శైవ సనాతన ఆచార ధర్మాల మేరకు ఆలయంలో మహా శివునికి పూజలు నిర్వహించడం అభిషేకాలు నిర్వహించడం చేయాలని, ఎండోమెంట్ అధికారులు ఆలయ ఔన్నత్యాన్ని చరిత్రను ప్రాశత్యాన్ని పెంపొందించి భక్తులకు స్వామివారి కృప దక్కేలా చర్యలు తీసుకోవాలని మృత్యుంజయ స్వామి భక్తులు కోరుతున్నారు.

# కిష్టారం దెబ్బతిన్న ఇళ్లన్నీ మరమ్మత్తులు చేయిస్తాం- జిఎం

**-బాధితులతో ఒప్పందం కుదుర్చుకున్న సింగరేణి సంస్థ**

**సత్తుపల్లి మార్చి 3 ప్రభాత వార్త :**

సత్తుపల్లి మండలం కిష్టారం ఓపెన్ కాస్ట్ గాని లో బొగ్గు ఉత్పత్తి కోసం ప్రతిరోజు బాంబు బ్లాస్టింగ్ ప్రభావం మూలంగా కృష్టారంలోని బీసీ, ఎస్సీ,కాలనీలోని ఇల్లు దెబ్బతింటున్నాయని గత కొంతకాలం నుండి బాధితులు సింగరేణి అధికారులకు స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానందు రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్ట దయానంద్ విజయకుమార్ ల దృష్టికి తీసుకెళ్తూ వస్తున్నారు. కిష్టారంలోని పై కాలనీవాసులు బాంబ్ బ్లాస్టింగ్లు మూలంగా పడుతున్న ఇబ్బందులను ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద్ ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత తొలిసారిగా అసెంబ్లీలో ప్రభుత్వం దృష్టికి వీరి సమస్య తీసుకెళ్లడం జరిగింది. ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద్ కృషి మూలంగా ఎట్టకేలకు సింగరేణి సంస్థ దిగివచ్చి సత్తుపల్లి సింగరేణి గెస్ట్ హౌస్ లో సోమవారం బాధితులతో కొత్తగూడెం సింగరేణి ఏరియా జనరల్ మేనేజర్ ఎం. సాలెం రాజు చర్చలు జరిపి ఒప్పందం కుదుర్చుకున్నారు. ఈ ఒప్పందంలో పై కాలనీకి చెందిన ఇల్లు బాంబ్ బ్లాస్టింగ్ వల్ల దెబ్బతిన్నటువంటి అన్ని ఇళ్ళను మరమ్మతులు చేయించేందుకు జీఎం బాధితులతో ఒప్పందం కుదుర్చుకున్నారు. పై కాలనీలోని ఇల్లు అన్ని టెండర్ పద్ధతిలో కాంట్రాక్టర్ ద్వారా ఇల్లు మరమ్మతులు చేయిస్తామని జిఎం సాలెం రాజు సోమవారం ప్రభాతవార్తకు తెలిపారు. ఈ సమావేశంలో ఎస్ఓటు జిఎం కోటిరెడ్డి ఏజీఎం సివిల్ రామకృష్ణ జేవిఆర్,కిష్టారం ఓసి ప్రాజెక్ట్ అధికారులు ఎన్వీఆర్ ప్రహ్లాదు, ఎం.వి నరసింహారావు సివిల్ ఎస్సీ రవికుమార్ కృష్టారం వెల్ఫేర్ అధికారి సందీప్ కుమార్ గ్రామానికి చెందిన బాధితులు హాజరైనవారిలో ఉన్నారు.



# హత్యకేసులో నిందుతుని అరెస్ట్

**-మణుగూరు డీఎస్పీ వి.రవీంద్రారెడ్డి**

**మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 3 :**

మణుగూరు ఏరియాలో దుర్గా ఆఫ్‌లోడింగ్ కంపెనీకి చెందిన మెకానికల్ హెల్పర్ మునిప్రసాద్ బిశ్కర్మ హత్య కేసులో నిందితున్ని సోమవారం అరెస్టు చేసినట్లు మణుగూరు డీఎస్పీ వి.రవీంద్రారెడ్డి తెలిపారు. ఆయన స్థానిక డీఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వివరాలు తెలిపారు. మధ్యప్రదేశ్‌లోని సిద్ధిజిల్లా గోపారి గ్రామానికి చెందిన మునిప్రసాద్ బిశ్కర్మ మణుగూరు ఏరియాలో ఆఫ్లోడింగ్ పనులు నిర్వహిస్తున్న దుర్గా కంపెనీలో మెకానిక్ హెల్పర్ గా పనిచేస్తున్నాడు.



గత నెల 28న మునిప్రసాద్‌ను తలపై బండరాళ్లతో కొట్టి దారుణంగా హత్య చేశారు. దుర్గా ఓబీ కంపెనీ మేనేజర్ ముత్తు కుమార్ ఇచ్చిన ఫిర్యాదుమేరకు హత్య కేసు నమోదుచేసుకొని దర్యాప్తు నిర్వహించినట్లు తెలిపారు. మణుగూరు సీఐ సతీస్‌కుమార్ ఆధ్వర్యంలో మూడు బృందాలుగా ఏర్పడి సిబ్బందితో కలిసి సంఘటన స్థలంతో పాటు దుర్గా కంపెనీ పరిసరాల్లో క్లూస్ టీం, డాగ్‌స్క్వాడ్‌తో బెల్ట్ షాపులు, ఫాస్ట్‌ఫుడ్ సెంటర్‌లో తనిఖీలు చేపట్టి సీసీకెమెరాల్లో అనుమానితులను గుర్తించి గుజరాత్ రాష్ట్రం పంచ మహా జిల్లా గోగాంబ మండలం, మహాదేవ్య గ్రామానికి చెందిన పరం వినోద్ సిన్హ్వా అదుపులోకి తీసుకుని విచారించగా అతడు నేరాన్ని ఒప్పుకోవడం జరిగిందన్నారు. గత నెల 27న మునిప్రసాద్ బిశ్కర్మ, పరం వినోద్ సిన్హ్వాలు డ్యూటీ ముగించుకుని ఇద్దరు కలిసి రాత్రి 7 గంటల సమయంలో మణుగూరు పట్టణంలోని ఫ్లవర్‌మార్కెట్ సెంటర్‌లోని బెల్ట్ షాపులో మద్యం, ఫ్రైడ్ రైస్ తీసుకుని క్యాంపు దగ్గర కాల్వలో మద్యం సేవిస్తుండగా ఇద్దరి మధ్య వాగ్వాదం జరిగి కోపోద్రికుడైన వినోద్ సిన్హ్వా మద్యం మత్తులో మునిప్రసాద్ బిశ్కర్మ తలపై బలంగా కొట్టడంతో అక్కడికక్కడే చనిపోయాడు. ఈ కేసులో ప్రతిభ కనబరిచిన సీఐతో పాటు ఎస్సైలు మేడా ప్రసాద్, రంజిత్, ట్రైనీ ఎస్సై మనీషా, పీసీలు వీర, సమీం, రామారావులను డీఎస్పీ రవీంద్రారెడ్డి అభినందించి నగదు రివార్డు అందజేసినట్లు తెలిపారు.

# గిరిజన సమస్యలను పరిష్కరించేలా అధికారులు చొరవ చూపాలి

**-భద్రాచలం ఐటిడిఏ పీవో బీ.రాహుల్**

**భద్రాచలం, ప్రభాతవార్త :**

మారుమూల గిరిజన గ్రామాల నుండి వివిధ సమస్యల పరిష్కారానికి గిరిజన దర్బార్ లో అర్జీలు సమర్పించడానికి వచ్చే గిరిజనుల యొక్క దరఖాస్తులను పరిశీలించి వారి యొక్క సమస్యల పరిష్కరించేలా సంబంధిత యూనిట్ అధికారులు చొరవ చూపాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. సోమవారం ఐటీడీఏ సమావేశ మందిరంలో ఏర్పాటుచేసిన గిరిజన దర్బార్లో వివిధ ఆదివాసి గిరిజన గ్రామాల నుండి వచ్చిన గిరిజనుల నుండి అర్జీలు స్వీకరించి, తన పరిధిలో ఉన్నవి వెంటనే పరిష్కరించి మిగతా వాటిని సంబంధిత అధికారులకు పంపుతూ ప్రతి దరఖాస్తుదారుని యొక్క సమస్యలు పరిష్కరించే విధంగా సంబంధిత యూనిట్ అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆయన ఆదేశించారు.



ఎక్కువ శాతం దరఖాస్తులు పోడు భూముల సమస్యలు, ట్రైకార్ ద్వారా అందించే సబ్సిడీ రుణాల కొరకు, కొత్తగా ఏర్పాటు చేసే మత్స్యకార సొసైటీల అనుమతి కొరకు, వ్యవసాయానికి సంబంధించి కరెంటు, బోరు, మోటారు కొరకు, గిరిజన గ్రామాలలో విద్యుత్ సౌకర్యం కల్పించుట కొరకు, రైతు బంధు, ఒంటరి మహిళ లకు ఆర్థిక సహాయం ఇప్పించుట కొరకు, కిరాణా షాపులు, ఫ్యాన్సీ స్టోర్ లు, పెట్టుకోవడానికి బ్యాంకు ద్వారా రుణాలు ఇప్పించుట కొరకు, గిరిజనులు అర్జీలు పెట్టుకున్నారని ఆయన అన్నారు. గిరిజన దర్బార్ లో వచ్చిన దరఖాస్తులను ఆన్లైన్లో ద్వారా ప్రత్యేక రిజిస్టర్లో నమోదు చేసి, అర్హులైన ప్రతి గిరిజన కుటుంబాలకు విడతల సమస్యలు పరిష్కరించడానికి చర్యలు చేపడుతున్నట్లు ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ జనరల్ డేవిడ్ రాజ్, డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని మణెమ్మ, ఎస్ డి సి రవీంద్రనాథ్, ఏవో సున్నం రాంబాబు, ఏడి అగ్రికల్చర్ భాస్కరన్, ఈఈ ట్రైబల్ వెల్ఫేర్ చంద్రశేఖర్,ఏపీఓ పవర్ వేణు, డి టి ఆర్ ఓ ఎఫ్ ఆర్ లక్ష్మీనారాయణ, కొండరెడ్ల విభాగం అధికారి మనిధర్, ఎఫ్ డి సి ఉదయ్ కుమార్, మిషన్ మామ్ భగీరథ ఏఈఈ నారాయణ రావు, డిఎస్ఓ ప్రభాకర్ రావు, జేడీఎం హరికృష్ణ, వివిధ విభాగాలకు చెందిన నరేందర్, భద్రమ్మ, హెచ్ ఈ ఓ లింగానాయక్, భార్గవి,ఐసిడిఎస్ సూపర్వైజర్ సుశీల తదితరులు పాల్గొన్నారు.

# వైరా రిజర్వాయర్ కు గోదావరి జలాల పరుగు

**రాజీవ్ కెనాల్ కు నీటిని విడుదల చేసిన మంత్రి తుమ్మల**

**నేడు వైరా రిజర్వాయర్కు చేరుకోనున్న గోదావరి జలాలు**

**ఆవిష్కృతం కానున్న చారిత్రక ఘట్టం**

**వైరా రిజర్వాయర్ ఆయకట్టు రైతుల్లో ఆనందం**

**ముగ్గురు మంత్రులకు సీఎంకు ధన్యవాదాలు తెలిపిన రాందాస్ నాయక్**



*ఖమ్మం ప్రభాతవార్త ప్రత్యేక ప్రతినిధి*

ఎప్పుడు ఎప్పుడు అని ఎదురుచూస్తున్న గోదావరి జలాల విడుదల ఎట్టకేలకు సోమవారం జరిగింది. రాజీవ్ కెనాల్ ద్వారా వైరా రిజర్వాయర్ లోకి గోదావరి జలాలను రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వైరా శాసనసభ్యులు మాలోతు రామదాసు నాయక్ ,పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు, అశ్వరావుపేట ఎమ్మెల్యే ఆదినారాయణ , గిడ్డంగుల అభివృద్ధి సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు దుర్గాప్రసాద్ తో కలిసి సోమవారం విడుదల చేశారు. గోదావరి జలాలు నేడు మంగళవారం వైరా రిజర్వాయర్ లోకి చేరుతాయని అధికారులు తెలిపారు. దీంతో గోదావరి నీళ్లు వైరా రిజర్వాయర్లో కలిసే చారిత్రక ఘట్టం నేడు ఆవిష్క ృతం కానుంది. అంతకుముందు దుమ్ముగూడెం వద్ద సీతారామ ప్రాజెక్టు ను సందర్శించి పరిశీలించిన మంత్రి ఆ తర్వా తసీతారామ ప్రాజెక్ట్ పంప్ హౌస్ ల నుండీ గోదావరి జలాలను. రాజీవ్ కెనాల్ ద్వారా వైరా రిజర్వాయర్ కు నీటిని విడుదల చేశారు . దీంతో గోదావరి జలాలు వైరా రిజర్వాయర్ లోకి నేడు అడుగుపెడుతున్నాయి. రాజీవ్ కెనాల్ కోసం భూములు ఇచ్చిన రైతులకు చెక్కులు అందించడం జరుగుతుందని మంత్రి అన్నారు.. ఈ సందర్భంగా వైరా రిజర్వాయర్ కు ఆయకట్టు స్థిరకరణకు నీళ్ల ఇవ్వడాన్ని హర్షిస్తూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క , జిల్లా మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు , పొంగలేటి శ్రీనివాస్ రెడ్డి కి, స్థానిక శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలుపుకుంటూ హర్షం వ్యక్తం చేశారు. వైరా రిజర్వాయర్ ఆయకట్టు రైతులకు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఎమ్మెల్యే రాందాస్ నాయక్ శుభాకాంక్షలు తెలిపారు. వారితో పాటు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ దుర్గాప్రసాద్ మంత్రులకు ముఖ్యమంత్రి కి కృతజ్ఞతలు తెలిపారు. వైరా రిజర్వాయర్ లోకి గోదావరి జలాలు వచ్చి చేరడం అంటే ఒక విధంగా నాగార్జునసాగర్ ఎడమ కాలువకు గోదావరి జలాలు లింకు అయినట్లేనని అధికారులు పేర్కొన్నారు ఒక విధంగా ఇది గోదావరి కృష్ణా జలాల అనుసంధానంగా చెప్పవచ్చని వారు పేర్కొన్నారు. ఒకవేళ ప్రత్యేక పరిస్థితులు ఏర్పడి వర్షాలు తక్కువగా కురిసి నాగార్జునసాగర్ పూర్తిస్థాయిలో నిండకపోయినా గోదావరి జలాలతో వైరా రిజర్వాయర్ ఆయకట్టుతో పాటు ఏనుకూరు ఎన్ఎస్పి కాలువ ద్వారా దిగువనున్న జిల్లాలోని పొలాలన్నింటికీ నీరు సరఫరా జరుగుతుందని మంత్రి తుమ్మల పేర్కొన్నారు. ఇది తుమ్మల నాగేశ్వరరావు ప్రత్యేకంగా ఆలోచించి రాజు లింక్ కెనాల్ ద్వారా వేగంగా వైరా రిజర్వాయర్ లోకి అదే విధంగా ఎన్ఎస్పి ఎడమ కాలువ లింక్ చేసే విధంగా చర్యలు తీసుకున్నారని దానికి అనుగుణంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఆర్థిక శాఖ మంత్రి బట్టి విక్రమార్క రెవెన్యూ గృహ నిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తో పాటు జిల్లా ఇన్చార్జి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి సహకారం గొప్పగా ఉందని అందువల్లే త్వరగా గోదావరి జలాలు వైరా రిజర్వాయర్ లోకి వచ్చాయని శాసనసభ్యులు పేర్కొన్నారు. మొత్తం మీద వచ్చే వర్షాకాలానికి ముందే గోదావరి జలాలు వైరా రిజర్వాయర్ లోకి వస్తుండడం పట్ల ఆయకట్టు రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇక వైరా రిజర్వాయర్ తో పాటు దిగువనున్న సాగర ఆయకట్టు పొలాలకు నీటి కొరత ఉండదని నీటిపారుదల శాఖ అధికారులు పేర్కొంటున్నారు. మొత్తం మీద తుమ్మల భగీరథ ప్రయత్నం ఫలించిందనే అభిప్రాయాలు రైతుల్లో వ్యక్తం అవుతున్నాయి.




## రెవెన్యూ కలెక్షన్ల కోసం ప్రతి డివిజన్లో కౌంటర్లు ఏర్పాటు

**కౌంటర్లను పరిశీలిస్తున్న కమిషనర్**

*ఖమ్మం కార్పొరేషన్ మార్చి 3 ప్రభాత వార్త*



ఖమ్మం నగర పాలక సంస్థ పరిధిలోని రెవెన్యూ కలెక్షన్ కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక కౌంటర్లను మున్సిపల్ కమిషనర్ సందర్శించారు అక్కడ బిల్ కలెక్టర్లతో మాట్లాడుతూ.. ఇప్పటిదాకా ఎంత కలెక్ట్ చేశారు ఇంకా ఎంత కలెక్ట్ చేయాల్సి ఉంది అనేది పరిశీలించారు గత సంవత్సరం కట్టకుండా ఉన్న బకాయిలు ఏమన్నా ఉన్నాయా గత సంవత్సరం కట్టని వారు ఎంతమంది ఉన్నారు అనేది పరిశీలించి గత సంవత్సరం కట్టని వారికి రెడ్నోటిస్ ఇచ్చారా ఇప్పటిదాకా ఎంతమందికి రెడ్ నోటీస్ ఇచ్చారు అనేది అడిగి తెలుసుకున్నారు రెడ్ నోటీస్ ఇచ్చిన తర్వాత కూడా కట్టని భవనాలను సీజ్ చేయాలని ఇప్పటిదాకా ఎన్ని సీజ్ చేశారు అనేది సంబంధిత ఆ। లను మరియు బిల్ కలెక్టర్లను అడిగి తెలుసుకున్నారు రెడ్ నోటీస్ ఇచ్చిన వారికి ఇంకా కట్టకుండా ఉన్నాయి ఎడల సీజ్ చేసేలా చర్యలు తీసుకోవాలని పెద్ద బకాయిలు ఎవరెవరు ఉన్నారు వారి వద్దకు వెళ్లి అడగాలని పెద్ద బకాయిదారులు కట్టేలా వారిని మోటివేట్ చేయాలని చిన్న పెద్ద ప్రతి ఇంటికి మరియు ప్రతి షాప్ వారికి వారు పన్ను ఎంత కట్టాలి అనేది తెలియజేయాలని ఈ నెలాఖరులోగా బిల్ కలెక్టర్ లందరూ వారికి ఇచ్చినటువంటి డివిజన్లో 100 ఇంటి పన్ను మరియు పంపు పన్ను వసూలు అయ్యేలా ప్రణాళిక ప్రకారం పని చేయాలని అన్నారు.

# యాసంగి పంటలను సంరక్షించేలా పటిష్ట చర్యలు తీసుకోవాలి

**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**వ్యవసాయానికి విద్యుత్ సరఫరా లోటు రాకుండా చర్యలు**

**రిజర్వాయర్ల నుండి విడుదల చేసే నీటిని సమర్ధవంతంగా వినియోగించాలి**

**వీడియో కాన్ఫరెన్స్ లో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, శాంతి కుమారి**

*ఖమ్మం బ్యూరోమార్చి 03, ప్రభాత వార్త :*

యాసంగి పంటలను సంరక్షించేలా అధికారులు పటిష్ట చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి యాసంగి పంటలకు సాగునీటి సరఫరా, గురుకులాల్లో రెగ్యులర్ గా తనిఖీలు, ప్లాస్టిక్ ఫ్రీ తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో కలెక్టర్ క్యాంప్ కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ పాల్గొన్నారు. రాబోయే 10 రోజుల పాటు అప్రమత్తంగా ఉంటూ యాసంగి పంటల సంరక్షణకు అధికారులు చర్యలు తీసుకోవాలని సిఎస్ సూచించారు. ఎత్తిపోతల పథకాలకు, వ్యవసాయానికి విద్యుత్ సరఫరా ఆటంకం కలగకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. రిజర్వాయర్ల నుంచి విడుదల చేసిన ప్రతి నీటి చుక్కను సమర్థవ ంతంగా వినియోగించాలని అన్నారు. గురుకులాల్లో రెగ్యులర్ గా తనిఖీలు చేస్తూ పిల్లలకు నాణ్యమైన భోజనం అందేలా చూడాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ.. జిల్లా కలెక్టరేట్ లో ప్లాస్టిక్



బాటిల్స్ నిషేధించామని, స్టీల్ బాటిల్స్ మాత్రమే వినియోగిస్తున్నామని తెలిపారు. జిల్లాలో ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం క్రింద ఏర్పాటు చేసిన టీ స్టాల్స్ లో కూడా ప్లాస్టిక్ నిషేధించామని అన్నారు. జిల్లాలో మండలాల్లోని తహసిల్దార్, ఎంపీడీవో కార్యాలయాలు ప్లాస్టిక్ ఫ్రీ చేశామని అన్నారు. అనంతరం జిల్లా అధికారులతో కలెక్టర్ మాట్లాడుతూ, పంటలను సంరక్షించేలా అధికారులు పటిష్ట చర్యలు తీసుకొని రాబోయే 10 రోజుల పాటు అప్రమత్తంగా ఉంటూ నీటి సరఫరా పర్యవేక్షించాలని, వ్యవసాయానికి విద్యుత్ సరఫరా లోటు రాకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో నీటిపారుదల శాఖ ఎస్ఇ లు వాసంతి, ఎం. వెంకటేశ్వర్లు, విద్యుత్ శాఖ ఎస్ఇ శ్రీనివాసా చారి, జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య, జిల్లా ఉద్యానవన అధికారి ఎం.వి. మధుసూదన్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## నిరుద్యోగులకు పోటీ పరీక్షల పుస్తకాల వితరణ

*ఖమ్మం కార్పొరేషన్ మార్చి 3 ప్రభాత వార్త*



ఖమ్మం నగరపాలక సంస్థ ఆధ్వర్యంలోని గాంధీ లైబ్రరీ లో నిరుద్యోగులను కలిసిన ట్రైనీ కలెక్టర్ మృనాల్ శ్రేష్ట ప్రిపరేషన్ గురించి తెలుసుకొని వారిలో స్ఫూర్తిని నింపారు, వివిధ రకాల పోటీ పరీక్షల పుస్తకాలను ఖమ్మం నగర పాలక సంస్థ తరఫున డొనేట్ చేయగా నిరుద్యోగులు ఆనందం వ్యక్తం చేశారు.

# పోలీస్ పరేడ్ మైదానంలో ఉచిత వైద్య శిబిరం

*క్రైమ్ ఖమ్మం మార్చి 3 ప్రభాతవార్త ;*

జిల్లా పోలీస్ కమిషనర్ సునీల్ దత్తు ఆదేశాల మేరకు సోమవారం పోలీస్ సిబ్బందికి ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు, పోలీస్ సిబ్బంది సంక్షేమ కార్యక్రమంలో భాగంగా దంత పరీక్షల శిబిరాన్ని ఏ ఆర్ ఏ సి పి , నరసయ్య ప్రారంభించారు, నిరంతరం శ్రమ పని ఒత్తిడి ఉండే సిబ్బందిని దృష్టిలో పెట్టుకొని వయసు రీత్యా వారికి అవగాహన కల్పించారు, ప్రతి ఒక్కరూ అన్ని దంతాలను జాగ్రత్తగా చూసుకోవాలని వివరించారు పక్క పళ్ళు అన్ని రకాల దంత చికిత్సలపై తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు నాగు బండి మల్టీ స్పెషాలిటీ డెంటల్ హాస్పిటల్ వైద్యాధికారి ప్రత్యూష ఆధ్వర్యంలో హాజరైన వారందరికీ పరీక్షలు చేశారు, పోలీస్ హెడ్ క్వార్టర్స్ పరేడ్ గ్రౌండ్లో జరిగిన శిబిరంలో ఆర్ఐ అప్పలనాయుడు సిబ్బంది తదితరులు



పాల్గొన్నారు,

## నూతన దంపతులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే పెద్ది

దుగ్గొండి, మార్చి 3, ప్రభాతవార్త



మండలంలోని బందంపల్లి గ్రామానికి చెందిన వద్దె కృష్ణ పూలమ్మ దంపతుల కుమారుడు వంశీ ప్రణీతల వివాహ వేడుకకు నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి సోమవారం నూతన దంపతులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు సుకినె రాజేశ్వర్‌రావు, మాజీ ఎంపిపి కాట్ల కోమల భద్రయ్య, మండల యూత్ అధ్యక్షులు నగబోయిన తిరుపతియాదవ్, నాయకులు పల్లం శ్రావణ్, బూసారి శంకర్‌రావు, అంకెల్ల రవి, అవాల సంపత్‌రావు తదితరులు పాల్గొన్నారు. కాగా ఇదే గ్రామానికి చెందిన ఎక్కడి కృష్ణరెడ్డి కుమారుడు రోడ్డు ప్రమాదంలో మృతిచెందారు. మృతుడి కుటుంబాన్ని మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి పరామర్శించి ఓదార్చారు. ఎలా మృతిచెందారో వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ పరామర్శలో తదితర నాయకులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో నాణ్యమైన వైద్యం

దుగ్గొండి, మార్చి 3, ప్రభాతవార్త



ప్రభుత్వ ఆసుపత్రిలో నాణ్యమైన వైద్యం అందేవిధంగా చేస్తామని ప్రాథమిక వైద్యాధికారి కిరణ్‌రాజ్ అన్నారు. మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం గర్భిణీ స్త్రీలకు, బీపీ, షుగర్ రక్తపూత పరీక్షలు చేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలు దూర ప్రాంతాలకు వెళ్లి ఇబ్బందులు పడకుండా దగ్గరలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో కాన్పులు అయితే ఉచిత వైద్యం, రవాణా సౌకర్యం, మందులు ప్రభుత్వం అందిస్తుందన్నారు. గ్రామాల్లో గర్బిణీస్త్రీలను సిబ్బంది నమోదు చేయాలన్నారు. చిన్నపిల్లలకు టీకాలు వదేవిధంగా సిబ్బంది చేయాలన్నారు. మన చుట్టు ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. వేసవిలో ప్రజలు తగు జాగ్రత్తలు పాటించాలన్నారు. సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండి అనునిత్యం సేవలందించాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రాకేష్, సిహెచ్‌వో సలోమి, హెచ్‌ఈవో సాంబయ్య, సూపర్‌వైజర్ సంధ్యారాణి, స్టాఫ్ నర్సు సబిత, జ్యోతి, స్వప్న, ఏఎన్‌ఎంలు ప్రభావతి, కత్తి సరస్వతి, సునిత, కోమల, విజయలక్ష్మి, హెల్త్ అసిస్టెంట్ రహెమాన్, ఆశాలు శ్రావణి, సంగి విజయ తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన దొంతి అవియుక్త్‌రెడ్డి

నల్లబెల్లి, మార్చి 3, ప్రభాతవార్త

మండలంలోని రామతీర్థం గ్రామానికి చెందిన మాట్ల స్వామి మృతిచెందగా నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి తనయుడు నేత దొంతి అవియుక్త్‌రెడ్డి పదివేల రూపాయల ఆర్థిక సహాయం అందించి మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో నల్లబెల్లి మండల యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పురుషోత్తం సురేషన, మాలోతు మోహన్, బత్తిని వమేష్, బేతి భరత్,స్వామి, రవి, బిక్షపతి, కల్లపెల్లి రాజేష్, అరవింద్, రఘు తదితరులు పాల్గొన్నారు.



## సింగరేణి జీఎంకు సన్మానం

మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 3 ః



మణుగూరు మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా జీఎం దుర్గం రామచందర్, ఏజీఎం(సివిల్) డి.వెంకటేశ్వర్లులను సోమవారం ఘనంగా సన్మానించారు. మండలంలోని ప్రభుత్వ పాఠశాలలకు సుమారు రూ.42లక్షల విలువైన ఫర్నీచర్, సీఎస్ఆర్ నిధుల ద్వారా అందజేసిన సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి స్వర్ణజ్యోతి సింగరేణి అధికారులను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సన్మానించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు శ్రీలత, ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## మణుగూరు మున్సిపాలిటీలో మంచినీటి సమస్యను పరిష్కరించాలి

- బీటీపీఎస్‌లో కాంట్రాక్టు బిల్లులను వెంటనే చెల్లించాలి
- సీపీఎం రాష్ట్రకమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య, ఏజే రమేష్

మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 3 ః



మణుగూరు మున్సిపాలిటీలో మంచినీటి సమస్యను పరిష్కరించాలని, వేసవికాలం రాకుముందే మున్సిపాలిటీలో తీవ్ర మంచినీటి సమస్య తలెత్తిందని సీపీఎం రాష్ట్రకమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య, ఏజే రమేష్‌లు అన్నారు. వారు సోమవారం స్థానిక సీపీఎం కార్యాలయం శ్రామికభవన్ నందు జరిగిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. మణుగూరు ఏరియా ఆప్లోడింగ్ కంపెనీలో పనిచేసే కార్మికులపట్ల యాజమాన్యాలు దురుసుగా ప్రవర్తిస్తున్నాయని, అనేక రకాల వేధింపులకు గురిచేస్తున్నారని అన్నారు. 12గంటల పనివిధానాన్ని తక్షణమే రద్దు చేయాలని, కంపెనీలపై సింగరేణి సంస్థ యాజమాన్యం ప్రత్యేక దృష్టిపెట్టాలన్నారు. భద్రాద్రి థర్మల్‌పవర్‌స్టేషన్(బీటీపీఎస్)లో కాంట్రాక్టర్లకు బిల్లులు రాక కార్మికులకు వేతనాలు కూడా ఇవ్వట్లేదని, వెంటనే జన్కో యాజమాన్యం బిల్లులు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ నెల 9న నిర్వహించనున్న కామ్రేడ్ కాసాని ఐలయ్య సంస్మరణసభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జిల్లా కమిటీసభ్యులు నిమ్మల వెంకన్న, గద్దల శ్రీనివాసరావు, మండల కార్యదర్శులు సత్రపల్లి సాంబశివరావు, పి.నర్సింహారావు, కొమరం కాంతారావు, గోవర్ధన్, రమేష్, దామల్ల వెంకన్న, ఎం.నర్సింహారావు, బొల్లంరాజు, నాగమణి, పద్మ, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## క్షయవ్యాధిపై అవగాహన

మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 3 ః



మణుగూరు పీహెచ్‌సీ ఆధ్వర్యంలో నిక్షయ్‌సివిర్‌లో భాగంగా సోమవారం చినరావిగూడెం గ్రామంలో క్షయవ్యాధిపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ వెంకటేశ్వర్లు, రాంప్రసాద్, కృష్ణ, వెంకటలక్ష్మి, జయమ్మ తదితరులు పాల్గొన్నారు.




## మిర్చి రైతులకు ప్రభుత్వం ఆదుకోవాలి

- క్వింటా 25 వేల మద్దతు ధరను వెంటనే ప్రకటించాలి

-తెజస జిల్లా నాయకులు బత్తుల వెంకటేశ్వర రెడ్డి

పినపాక ప్రభాత వార్త మార్చి 3 :

ఆరుగాలం కష్టపడి పంట పండించిన మిర్చి రైతుకు మద్దతు ధర లేక పెట్టుబడి సైతం రాక అప్పులు పాలవుతున్నారని, ప్రభుత్వం వెంటనే స్పందించి కింట మిర్చికి 25వేల రూపాయలు మద్దతు ధర ప్రకటించి కొనుగోలు చేయాలని తెలంగాణ జన సమితి పార్టీ జిల్లా నాయకులు బత్తుల వెంకటేశ్వర్ల రెడ్డి (బి.వి.ఆర్) డిమాండ్ చేశారు.ఈ సందర్బంగా ఆయన సోమవారం మాట్లాడుతూ జిల్లాలో వేల ఎకరాలలో మిర్చి సాగు చేసే రైతులు ఉన్నారని గత రెండేళ్లుగా గిట్టుబాటు ధర లేక మిర్చి రైతులు ఆత్మహత్య చేసుకోవాల్సిన పరిస్థితి నెలకొందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ఎకరాకు 30000 నుంచి 50 వేల వరకు కౌలు తీసుకొని దాదాపు 2 లక్షల పైగా పెట్టుబడి పెట్టి పంటలు పండిస్తున్నారని ఒకరిద్దరు రైతులకు మాత్రమే గరిష్టంగా 20 కింటాలు మిర్చి వస్తుందని ఎకరాకు 15 క్వింటాల దిగుబడి దాటే పరిస్థితి లేదన్నారు. దిగుబడి తగ్గిన మద్దతు ధర వస్తుందని ఆశతో మిర్చిని మార్కెట్ కి తరలిస్తే మార్కెట్లో క్వింటాకు 12,000 నుంచి 13 వేల వరకు మించి ధర పలకట్లేదని రైతులు ఆందోళన చెందుతున్నారని ఆయన పేర్కొన్నారు. రైతు పండించే పంటలకు మద్దతు ధర చట్టం తేవలని స్వామినాథన్ కమిషన్ సిఫార్సుల ప్రకారం రైతులు పెట్టిన పెట్టుబడి ఒకటిన్నర రెట్లు అదనంగా మద్దతు ధర ఉండాలని ఆయన అభిప్రాయపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వం మిర్చి ధర విషయంలో కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలన్నారు.మార్క్ ఫెడ్ నాన్ ఫెడ్ తో క్వింటకు 25 వేల రూపాయలు మద్దతు ధర ఇచ్చి కొనుగోలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

## అత్యంత భక్తి శ్రద్దలతో శ్రీవేంకటేశుని బ్రహ్మోత్సవాలు

మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 3 ః



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా పీవీకాలనీలోని శ్రీఅభయాంజనేయ విష్వక్సేన సహిత శ్రీపద్మావతి ఆవదాళ్ సమేత శ్రీవేంకటేశ్వరస్వామివారి 10వ వార్షిక బ్రహ్మోత్సవాలను అత్యంత రంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. ఈ బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వరస్వామి కళ్యాణ మహోత్సవం, స్వామి వారి రథోత్సవ ఊరేగింపు తదితర పూజా కార్యక్రమాలు అత్యంత భక్తి శ్రద్ధలతో జరిపారు. ఈ కళ్యాణ మహోత్సవంలో మణుగూరు ఏరియా జీఎం దుర్గం రామచందర్-సుమతి దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. సింగరేణి అధికారులు టి.లక్ష్మీపతిగౌడ్, ఆర్.శ్రీనివాస్, డాక్టర్ శేషగిరిరావు, సీతారాంరెడ్డి, దాసరి రామాంజనేయులు, ఎస్ఎస్ఎన్ వర్మ, కే. వెంకటేశ్వర్లు, భానోత్ లింగా, వేంకటేశ్వర శర్మ దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. బ్రహ్మోత్సవాలకు తరలి వచ్చిన భక్తులకు ఎలాంటి ఇబ్బందిలేకుండా ఆలయకమిటీ ఆధ్వర్యంలో అన్ని సౌకర్యాలు కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# చివరి ఆయకట్టు వరకు సాగు నీరు అందెలా పటిష్ట చర్యలు...

**- రాబోయే 10 రోజుల పాటు అధికారులు**

**అప్రమత్తంగా ఉంటూ నీటి సరఫరా పర్యవేక్షించాలి**

**- వీడియో కాన్ఫరెన్స్‌లో సీఎస్ శాంతికుమారి**

కొత్తగూడెం, మార్చి 3 - ప్రభాతవార్త:



యాసంగి పంటలో చివరి ఆయకట్టు వరకు రైతులకు సాగు నీరు అందేలా పటిష్ట చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి అన్నారు.సోమవారం రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి యాసంగి సాగు నీటి సరఫరా, నీటి పారుదల శాఖ పని తీరుపై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో ఐ డి ఓ సి కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పాల్గొన్నారు. రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి మాట్లాడుతూ...యాసంగి పంట సంరక్షణకు రాబోయే పది రోజులు చాలా కీలకమని, అధికారులు అప్రమత్తంగా ఉంటూ సాగు నీరు, విద్యుత్తు సరఫరా అవసరమైన మేర పంట పొలాలకు చేరేలా చూడాలని, వ్యవసాయ శాఖకు నిరంతరాయ విద్యుత్ సరఫరా ఉండాలని సిఎస్ విద్యుత్ అధికారులను ఆదేశించారు.భారీ నీటి పారుదల శాఖ పరిధిలోని రిజర్వాయర్లలో అవసరమైన మేర సాగునీరు అందుబాటులో ఉందని, పంటలకు సమృద్ధిగా నీరు విడుదల చేయడం జరుగుతుందని, విడుదల చేసిన నీరు చివరి ఆయకట్టు వరకు చేరేలా అధికారులు సమర్థవంతమైన పర్యవేక్షణ చేయాలని అన్నారు. యాసంగి లో 77 లక్షల ఎకరాలలో సాగు జరుగుతోందని, ముఖ్యంగా వరి పంట 54.82 లక్షల ఎకరాల సాగు జరిగిందని, గత సంవత్సరం కంటే 2 లక్షల 70 వేల ఎకరాలు వరి, లక్ష ఎకరాల మొక్కజొన్న పంట అధికంగా పండుతుందని అన్నారు. రాబోయే 10 రోజుల్లో క్షేత్రస్థాయి నుంచి వచ్చే డిమాండ్ అనుగుణంగా సాగునీరు విడుదల చేస్తూ రైతుల పొలాలు ఎండిపోకుండా కాపాడాలని సిఎస్ ఆదేశించారు. ఎత్తిపోతల పథకాలకు, వ్యవసాయానికి విద్యుత్ సరఫరా ఎక్కడ లోటు రాకుండా చూసుకోవాలని సీఎస్ డిస్కం అధికారులకు సూచించారు.సాగు నీరు ఇబ్బందులు ఏర్పడే జిల్లాలలో మండలాల వారీగా తహసిల్దార్, నీటిపారుదల శాఖ ఇంజనీర్, వ్యవసాయ అధికారితో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి విస్తృతంగా పర్యటించాలని అన్నారు.రాష్ట్రంలో ఉన్న గురుకులాలు, రెసిడెన్షియల్ పాఠశాలల్లో కలెక్టర్, అదనపు కలెక్టర్ ల తనిఖీ తర్వాత పరిస్థితులలో మార్పులు వచ్చాయని, పిల్లలకు అందించే ఆహార నాణ్యత పెరిగిందని, కామన్ మెన్యూ డైట్ పక్కాగా అమలు అవుతుందని అన్నారు. సింగిల్ యూసెజ్ ప్లాస్టిక్ నిషేధం సంబంధించి ప్రజలను భాగస్వామ్యం చేస్తూ చర్యలు తీసుకోవాలని సిఎస్ తెలిపారు. ఈ సమావేశంలో ఇరిగేషన్ ఎస్సి శ్రీనివాసరెడ్డి, వ్యవసాయ శాఖ అధికారి బాబురావు, ఎంపీడీసీఎల్ మహేందర్ మరియు సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలి..

**- ఇందిరమ్మ ఇండ్ల మేస్త్రీలకు శిక్షణ కార్యక్రమంలో**

**జిల్లా కలెక్టర్**

కొత్తగూడెం, మార్చి 3 - ప్రభాతవార్త:

భద్రాద్రి కొత్తగూడెం లోని ప్రగతి మైదానంలో జరిగిన కార్యక్రమంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని, ఇండ్ల నిర్మాణంలో మేస్త్రీలదే కీలక పాత్ర అని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. సోమవారం నేషనల్ నేషనల్ అకాడమీ ఆఫ్ కన్స్ట్రక్షన్స్ ( న్యాక్ ) ఆధ్వర్యంలో నిర్వహించిన ఇందిరమ్మ ఇండ్ల మేస్త్రీల శిక్షణా కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ..ఇళ్ల నిర్మాణంలో నాణ్యత, గట్టితనం ఉండేలా, వ్యయాన్ని తగ్గించేలా, ఇంటి నిర్మాణ సామగ్రి వృథా కాకుండా సద్వినియోగం చేసుకోవడం వంటి అంశాలపై మేస్త్రీలకు శిక్షణ ఇస్తున్నారని అన్నారు.పేదలకు తక్కువ ఖర్చుతో పటిష్ఠంగా, పూర్తి భద్రతతో ఇండ్లు ఎలా నిర్మించాలని అన్నారు. ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం ప్రతి ఇంటిని 400 చదరపు అడుగుల లోపు నిర్మించాలని సూచించారు.ప్రభుత్వం అందజేసే రూ.5లక్షలతో క్వాలిటీతో ఇంటి నిర్మాణం పూర్తి చేయాలని ఆయన ఆదేశించారు. ఈ ఇందిరమ్మ ఇండ్ల పథకం లో భాగంగా నాలుగు దశల్లో నిధులు మంజూరు చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. మొదటి విడతగా బేస్మెంట్ పూర్తి అయిన తర్వాత లక్ష రూపాయలు, రెండవ




విడతగా గోడల నిర్మాణం పూర్తి అయిన తర్వాత లక్ష 25 వేల రూపాయలు, మూడవ విడత స్లాబ్ పూర్తయిన తర్వాత లక్ష 75 వేల రూపాయలు మరియు నాల్గవ విడతగా ఇంటి నిర్మాణం పూర్తి అయిన తరువాత లక్ష రూపాయలు మంజూరు చేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.పేదలకు నిర్మించే ఇండ్లను నాణ్యంగా మరియు దృఢంగా నిర్మించాలన్నారు. ఆరు రోజుల శిక్షణా కార్యక్రమంలో భాగంగా మేస్త్రీలకు టీ షర్ట్ లు, హెల్మెట్, బ్యాగు పంపిణీ చేశారు. శిక్షణ కార్యక్రమంలో 30 మంది మేస్త్రీల కు శిక్షణ ఇవ్వనున్నారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ పిడి శంకర్, మెప్మా పి డి రాజేష్, న్యాక్ అధికారిని హెప్సిబా , ఇన్స్పెక్టర్ కరుణాకర్ మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

**- సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ టేకులపల్లి మండల**

**కమిటీ**

టేకులపల్లి, ప్రభాతవార్త:

సోమవారం సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ టేకులపల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో. టేకులపల్లి తహసిల్దార్ కి అకాల వర్షానికి నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని వినతి పత్రం ఇవ్వటం జరిగింది.ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ మాస్ లైన్. రాష్ట్ర నాయకులు నాయిని రాజు. మాట్లాడుతూ ఫిబ్రవరి 23 24 తారీఖున 2025 సంవత్సరం. అకాల వర్షంతో చేతికొచ్చిన మొక్కజొన్న కింద పడిపోవటం. ఆరబోసిన మిర్చి తడిసి ముద్దయి పోవటం ఇతర పంటలు కూడా దెబ్బతిన్నాయని. వాటిని అంచనా వేసి. మొక్కజొన్న కింటాకు 30 వేల రూపాయలు. మిర్చి ఎకరాకు లక్ష రూపాయలు. ఇతర పంటలకు ఎకరాకు 20వేల రూపాయలు. ఇవ్వాలని. రైతుల పంటలు తడిసిపోకుండా. టార్ బాలిన్ ఉచితంగా ఇవ్వాలని. వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాస్ లైన్ డివిజన్ నాయకులు జరుపుల సుందర్. మండల నాయకులు. ఏనుటి నాగయ్య. పంతులు. లింగ. సీతారాములు. కుక్క ముడి ప్రసాద్. గుగులోతు మదర్. తదితరులు పాల్గొన్నారు.






## ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

# ఆవుల అక్రమ రవాణా పై కేసు నమోదు



ఇల్లెందు టౌన్, మార్చి 3, ప్రభాతవార్త:

ఆవులను అక్రమంగా తరలిస్తున్న ముగ్గురిపై కేసు నమోదు చేసినట్లు సిఐ బత్తుల సత్యనారాయణ సోమవారం తెలిపారు. ఇల్లందు బై పాస్ రోడ్డులో ట్రాలిలో 3 ఆవులను తరలిస్తున్నట్లు ఆదివారం రాత్రి సమాచారం రావడంతో ఎస్ఐను ఘటన స్థలానికి పంపినట్లు తెలిపారు. ఎలాంటి అనుమతులు లేకుండా ఆవులను తరలిస్తున్నట్లు తెలియడంతో పోలీస్ స్టేషన్ కు తరలించామన్నారు.. ఆవులను పాల్వంచ గోశాలకు పంపామని, ముగ్గురిపై కేసు నమోదు చేశామన్నారు. ఎవరైనా అక్రమంగా ఆవులను తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# టీడీపీ సీనియర్ నేత, మాజీ ఎంపీటీసీ మూడ్ వెంకటేశ్వర్లు మృతి

టేకులపల్లి, ప్రభాతవార్త:



టీడీపీ సీనియర్ నాయకులు టేకులపల్లి మాజీ ఎంపీటీసీ మూడు వెంకటేశ్వర్లు (58) అనారోగ్యంతో సోమవారం ఉదయం మృతిచెందారు. మండలంలోని మూడ్ తండా తన నివాసంలో ఆయన తుదిశ్వాస విడిచారు. విషయం తెలుసుకున్న స్థానిక ఎమ్మెల్యే కోరం కనకయ్య మూడ్ వెంకటేశ్వర్లు మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.అనంతరం ఇల్లందు నియోజకవర్గ టిఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే హరిప్రియ నాయక్ మూడ్ వెంకటేశ్వర్ల మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. టిడిపి మండల పార్టీ నాయకులు జీ మోహన్ రావు టిడిపి పార్టీ కండువా కప్పి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బోడ బాలు నాయక్, గుడిపుడి కృష్ణార్జునరావ్, మూడ్ సంజయ్,వివిధ పార్టీ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# నూతన వధూ వరులను ఆశీర్వదించిన ఇల్లందు నియోజకవర్గ ఎమ్మెల్యే కోరం కనకయ్య

టేకులపల్లి, ప్రభాతవార్త:

సోమవారం టేకులపల్లి మండలం బావోజీ తండా కి చెందిన అజ్మీరా లఖన్ నాయక్ మమత" కుమార్తె రిసెప్షన్ వేడుక కు హాజరై నూతన వధూ వరులను ఆశీర్వదించిన ఇల్లందు నియోజకవర్గ ఎమ్మెల్యే కోరం కనకయ్య .ఈ కార్యక్రమంలో కోయగూడెం మాజీ సర్పంచ్ ఉమా సురేందర్మండల అధ్యక్షులు దేవా నాయక్, సుభాష్ చంద్ర బోస్, నర్సింగ్ సుధీప్, తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ భూమిలో గ్రామ పంచాయతీ కార్యాలయం నిర్మించండి

*కారేపల్లి మార్చి 3 ప్రభాతవార్త*

మండల కేంద్రమైన కారేపల్లి గ్రామపంచాయతీ కార్యాలయానికి 38 సర్వేనెంబర్ ప్రభుత్వ భూమిలో నూతన భవనానికి స్థలం కేటాయించాలని కోరుతూ సోమవారం ప్రజావాణిలో ఎమ్మార్వో సంపత్ కుమార్ కు వినతి పత్రాన్ని బిజెపి నాయకులు తురక నారాయణ అందజేశారు. ఈ సందర్భంగా తురక నారాయణ మాట్లాడుతూ గ్రామ పంచాయతీ భవనం గత 50 సంవత్సరాలుగా గ్రంథాలయానికి సంబంధించిన భవనంలోనే కొనసాగుతుందన్నారు ప్రభుత్వం నూతన గ్రామ పంచాయతీల కార్యాలయ భవనాలకు నిధులు



మంజూరు చేసి ఏర్పాటు చేస్తుంటే కారేపల్లి లో మాత్రం అధికారులు పట్టించుకోకపోవడం విచారకరమన్నారు..మండల కేంద్రంలోని 2 ఎకరాల ప్రభుత్వ స్థలాన్ని నూతన పంచాయతీ కార్యాలయ భవన నిర్మాణానికి కేటాయించాలని డిమాండ్ చేశారు. పోలీస్ స్టేషన్ ఎదురుగా 38 సర్వేనంబర్లో ఉన్న ఖాళీ స్థలాన్ని సద్వినియోగం చేయడంలో అధికారులు విఫలమవుతున్నారని ఆరోపించారు ఇప్పటికే మండల కేంద్రమైన కారేపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయం, బీఎస్ఎన్ఎల్ కార్యాలయాలు శిథిలావస్థకు చేరుకున్నాయన్నారు. అదేవిధంగా బీసీ విద్యార్థుల వసతి గృహం, ఎక్సైజ్ పోలీస్ స్టేషన్, ఐసీడీఎస్ కార్యాలయాలు కిరాయి భవనాలలో కొనసాగుతున్నాయని చెప్పారు. ప్రభుత్వ భూమి నిరుపయోగంగా ఉందని తెలుపుతూ ప్రజల సౌకర్యం కోసం అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరారు.

# మైదాన ప్రాంత ఉద్యమానికి నాంది పలికిన రవన్న

## 9వ వర్ధంతి సభను జయప్రదం చేయండి

*కారేపల్లి మార్చి 3 ప్రభాతవార్త*

మైదాన ప్రాంత ఉద్యమానికి నాంది పలికిన రాయల సుభాష్ చంద్రబోస్ ప్రజల మదిలో చిరస్థాయిగా ఉంటాడని మాస్ లైన్ రాసిన నాయకులు ఆవుల అశోక్ అన్నారు. మండల కేంద్రమైన కారేపల్లి లో సోమవారం 9వ వర్ధంతి మహాసభకు సంబంధించిన పోస్టర్ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈనెల మార్చి 9వ తేదీన ఖమ్మంలో జరిగే తొమ్మిదవ రవన్న వర్ధంతి సభను జయప్రదం చేయాలని కోరారు.రెండు తెలుగు రాష్ట్రాల విప్లవోద్యమ నాయకుడని,ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా,ఆ తర్వాత న్యూడెమోక్రసీ పార్టీకి దాదాపు రెండున్నర దశాబ్దాలకు పైగా రాష్ట్ర కార్యదర్శిగా పనిచేశాడని ఆయన తెలిపారు. కేంద్ర కమిటీ నాయకునిగా



ఉన్నాడని ఖమ్మం,వరంగల్, పశ్చిమగోదావరి ఏజెన్సీ ఉద్యమానికి దశాబ్దాల కాలం పునాదులు వేస్తూ తీవ్ర కృషి కొనసాగించాలని తెలిపారు. ఆనాడు పార్టీ తనకు అప్పగించిన ఏజెన్సీ ప్రతిఘటన దళాల రక్షణకు, వాటిని నిలబెట్టుటకు శత్రుదాడులను ఎదుర్కొని దళాలను ఉద్యమాన్ని, నిలబెట్టడానికి కృషి చేశాడన్నారు.మైదాన ప్రాంత ఉద్యమ అండదండలు లేకుండా ఏజెన్సీ ఉద్యమం నిలబడదని విశ్వసించి మైదాన ప్రాంత ఉద్యమ నిర్మాణానికి తీవ్రకృషి చేశాడని ఆయన తెలిపారు. 1970,72 ప్రాంతం నాటికి రహస్య జీవితంలోకి వెళ్ళాడని, 50 సంవత్సరాల పాటు రహస్య జీవితం గడుపుతూనే పార్టీ రాష్ట్ర కమిటీ సమావేశంలో 2016 మార్చి 9న బ్రెయిన్ స్ట్రోక్ గురై అమరుడయ్యాడని ఆయన తెలిపారు. వర్ధంతి సభకు భారీ సంఖ్యలో ప్రజలు తరలి రావాలని కోరారు. ఈ సమావేశంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఖమ్మం డివిజన కార్యదర్శి టీ ఝాన్సీ మండల కార్యదర్శి గుమ్మడి సందీప్ డివిజన్ నాయకులు గూగులోత్ తేజ నాయక్ ఎన్వి రాకేష్ మండల నాయకులు ధారావత్ సక్రు పుల్లకాని సత్తిరెడ్డి బాలు పాల్గొన్నారు.

# నాగయ్య మృతి పార్టీకి తీరని లోటు

*.కారేపల్లి,మార్చ్ 03 ప్రభాతవార్త*

చీమలపాడు ప్రాంతంలో సిపిఎం పార్టీకి అండగా నిస్వార్థ సేవలు అందించిన కామ్రేడ్ ఎరిపోతు నాగయ్య మృతి పార్టీకి తీరని లోటని సిపిఎం వైరా డివిజన్ కార్యదర్శి భూక్య వీరభద్రం కొనియాడారు. సిపిఎం సీనియర్ పార్టీ సభ్యులు ఎరిపోతు నాగయ్య అనారోగ్యంతో అకాల మృతి చెందడంతో నాగయ్యకు పూలమాలలతో,భౌతిక కాయంపై జెండా కప్పి నివాళులర్పించారు.ఈ సందర్భంగా సింగరేణి మండల కార్యదర్శి కే.నరేంద్ర అధ్యక్షతన జరిగిన సంతాప సభలో వారు మాట్లాడుతూ..హమాలీ యూనియన్ కట్టి ఎంతో మందికి ఉపాధి చూపించి కార్మికులకు అండగా నిలిచారని అదే సందర్భంలో ప్రజలు ఎదుర్కొంటున్న పోడు,గిరిజన గిరిజనేతర సమస్యలు



పరిష్కారానికై అనునిత్యం పరితపించారని అన్నారు.దాడులు జరిపినప్పటికీ ముందుండి ఎదుర్కోవడంలో ఏరిపోతు నాగయ్య కృషి మరువలేనిదని కడవరకు పార్టీని కాపాడడంలో జీవితాంతం పోరాడిన వ్యక్తిని అన్నారు. నివాళులర్పించిన వారిలో సిపిఎం వైరా డివిజన్ కార్యదర్శి భూక్య వీరభద్రం,తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దుగ్గి కృష్ణ, పార్టీ జిల్లా కమిటీ సభ్యులు మెరుగు సత్యనారాయణ, కొండబోయిన నాగేశ్వరరావులతోపాటు సీనియర్ నాయకులు ఎరిపోతు భద్రయ్య,నాగయ్య,మన్నెం బ్రహ్మయ్య, రాజబంటి పుల్లయ్య,కరపటీ సీతారామయ్య, పోతురాజు చందర్రావు,పార్టీ మండల కమిటీ సభ్యులు యనమనగండ్ల రవి,అజ్మీర శోభన్, వల్లబోయిన కొండలరావు,పాటి రంగయ్య,భారత లక్ష్మి,శాఖ కార్యదర్శిలు బానోత్ కిషన్ రేమల్లె వీరస్వామి,రేమల్ల బాబు,రాచర్ల రణధీర్,సురభి నరేష్, షేర్ లలితమ్మ,మాచర్ల రమేష్,షేర్ వెంకటేశ్వర్లు,బానోతు మంగీలాల్,కొండం వెంకటేశ్వర్లు,ఎరిపోతు రాఘవులు,హనుమంతు, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# ఈవీఎం గోడౌన్ ను తనిఖీ చేసిన కలెక్టర్

*కొత్తగూడెం కలెక్టరేట్, - ప్రభాతవార్త:*

సోమవారం ఆర్డీవో కార్యాలయం ప్రాంగణంలో ఈవీఎం గోడౌన్ ను జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తనిఖీ చేశారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు ఈవీఎం భద్రతకు సంబంధించి ప్రతినెల తనిఖీ చేయడం జరుగుతుందని, ఇందులో భాగంగా సోమవారం ఈవీఎం గోడౌన్ ను సందర్శించడం జరిగిందని తెలిపారు. ఈ



పరిశీలనలో భాగంగా ఈవీఎం, వీవీ ప్యాట్లు ఉన్న గదిని, సీసీ కెమెరా గదిలో కెమెరాల పనితీరును పరిశీలించారు. అనంతరం ఆయన గోడౌన్ పరిసర ప్రాంతంలో పరిశుభ్రంగా ఉంచాలని, అనుమతి లేనిదే ఎవరిని లోపలికి అనుమతించరాదని అధికారులకు



సెక్యూరిటీ గార్డ్ కు తెలిపారు. అనంతరం తనిఖీ రిజిస్టర్లు సంతకం చేశారు. ఈ తనిఖీలో కలెక్టర్ వెంట ఎన్నికల సూపర్డెంట్ ధారా ప్రసాద్, తాసిల్దార్ పుల్లయ్య, ఎన్నికల మాస్టర్ ట్రైనర్ పూసపాటి సాయి కృష్ణ మరియు సిబ్బంది పాల్గొన్నారు.




## కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు

# ఇంటర్ ఐ పవర్ కమిటీ సభ్యురాలుగా జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్



*కారేపల్లి మార్చి03 ప్రభాతవార్త*

ఇంటర్ పరీక్షల పర్యవేక్షణకు గాను జిల్లాలో ఏర్పాటుచేసిన ఐపవర్ కమిటీకి కారేపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ విజయ్ కుమారి ని సభ్యురాలుగా నియమించారు జిల్లావ్యాప్తంగా మార్చి ఐదో తారీకు నుండి ప్రారంభమయ్యే ఇంటర్మీడియట్ పరీక్షల పర్యవేక్షణకు గాను జిల్లా కలెక్టర్ ముజామిల్ ఖాన్ ఆధ్వర్యంలో కమిటీని నియమించారు.ఈ కమిటీకి కారేపల్లి ప్రభుత్వ కళాశాలకు చెందిన ప్రిన్సిపాల్ ని నియమించారు.కాగా ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాలకు అనుసరించాల్సిన విధి విధానాలను నిర్ణయించడానికి,ఈ హైపవర్ కమిటీ ప్రభుత్వానికి తగు సూచనలు సలహాలను అందిస్తుందనీ అన్నారు.

# ఆన్‌లైన్ ద్వారా మధ్యాహ్న భోజన చెల్లింపులకు చర్యలు

## - విద్యాశాఖ కార్యదర్శి యోగితారాణ

*కొత్తగూడెం కలెక్టరేట్, మార్చి 3 - ప్రభాతవార్త:*

ఆన్‌లైన్ ద్వారా మధ్యాహ్న భోజన చెల్లింపులకు చర్యలు తీసుకుంటున్నామని విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణ అన్నారు.సోమవారం హైదరాబాద్ నుంచి విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణ , విద్యాశాఖ సంచాలకుల నరసింహారెడ్డితో కలిసి మధ్యాహ్న భోజన పథకం బిల్లుల చెల్లింపు పై జిల్లా కలెక్టర్లు విద్యాశాఖ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఐడిఓసి కార్యాలయం నుంచి జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణ మాట్లాడుతూ... ట్రెజరీ ద్వారా మధ్యాహ్న భోజన బిల్లుల చెల్లింపు ప్రక్రియ ఆలస్యం అవుతుందని, నేరుగా ఆన్ లైన్ నుంచే మధ్యాహ్న భోజనం బిల్లులు చెల్లించేందుకు గల అవకాశాలను విద్యాశాఖ పరిశీలిస్తుందని అన్నారు. రాష్ట్రంలో ముందస్తుగా భద్రాద్రి కొత్తగూడెం, పెద్దపల్లి జిల్లాలో పైలెట్ ప్రాజెక్టు కింద ఆన్ లైన్ బిల్లులో చెల్లింపు ప్రారంభిస్తున్నామని ఆమె తెలిపారు. భద్రాద్రి కొత్తగూడెం, పెద్దపల్లి జిల్లాలలో ముందుగా ఒక మండలాన్ని ఎంపిక చేసుకుని, నెలరోజుల పాటు ఆ మండలం పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజన బిల్లులను ఆన్ లైన్ ద్వారా త్వరితగతిన చెల్లించేందుకు చర్యలు చేపట్టాలని అన్నారు .పైలెట్ ప్రాజెక్టు నుంచి వచ్చే ఫలితాల ఆధారంగా రాష్ట్వవ్యాప్తంగా ఆన్లైన్ చెల్లింపులు జరపడానికి ఏర్పాట్లు చేయడం జరుగుతుందని ఆమె తెలిపారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మాట్లాడుతూ మధ్యాహ్న భోజన పథకం నిర్వహణలో భాగంగా వివిధ రకాల రిపోర్టులు ఉంటాయని, అవి ప్రస్తుత యాప్ లో ఒకేసారి జనరేట్ అయ్యే విధంగా లేవని, నెలవారి సంగ్రహక రిపోర్టు ఆధారంగా బిల్లులు వాటికవే జనరేట్ అయ్యే విధంగా ప్రత్యేక ప్యాకేజీ మధ్యాహ్న భోజన పథకం యాప్ ను మెరుగుపరచాలని సూచించారు. మధ్యాహ్న భోజన పథకం యాప్ ద్వారా రోజు వారి కచ్చితంగా హాజరు పాఠశాల స్థాయిలో ఆన్లైన్ లో ఇవ్వవలసి ఉన్నందున దానికి ఆయా పాఠశాలల ఏఎంలు యాప్ లో విద్యార్థులకు ఖచ్చితమైన హాజరు వివరాలను నమోదు చేయాలని దానిని నెలవారి రిపోర్ట్ ను ఎంఈఓ ఆన్లైన్ లో ధ్రువీకరించడం ద్వారా మధ్యాహ్నం భోజన పథకం బిల్లులు ఆన్లైన్లోనే జనరేట్ అయ్యేలా యాప్ ను రూపొందించాలని కలెక్టర్ సూచించారు. దానికి గాను విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణా సంతృప్తి వ్యక్తం పరిచి యాప్ రూపొందించే దిశలో కృషి చేయాలని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర చారి, కొత్తగూడెం ఎంఈఓ డాక్టర్ ప్రభు దయాల్, ఎఫ్ఓ శ్రీనివాసరావు మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ఉత్తమ ప్రతిభావంతులైన 6గురు ఎక్సైజ్ సిబ్బందికి నగదు పురస్కారాలు



*నేలకొండపల్లి, మార్చి 3 ప్రభాతవార్త:*

గంజాయి నిర్మూలన ప్రత్యేక కార్యాచరణ కార్యక్రమంలో భాగంగా నేలకొండపల్లి ఎక్సైజ్, ప్రొహిబిషన్ స్టేషన్ కు చెందిన 6గురు ఎక్సైజ్ సిబ్బందికి సోమవారం హైదరాబాద్ లోని ఎక్సైజ్ భవన్ నందు నగదు, ప్రశంసా పత్రాలను రాష్ట్ర ఎక్సైజ్ ఎన్ ఫోర్స్ మెంట్ డైరక్టర్ కమలహాసన్ అందచేశారు. నగదు, ప్రశంసా పాత్రలను అందుకున్న వారిలో స్థానిక ఎక్సైజ్ హెడ్ కానిస్టేబుల్ పి.శ్రీనివాసరావు, కానిస్టేబుల్స్ జె.రామారావు, యం.లాలు, వి.వెంకటేశ్వర్లు, ఎస్.బలరాం, డి.సునీత ఉన్నారు. ఉత్తమ ప్రతిభా పురస్కారాలు అందుకున్న ఎక్సైజ్ సిబ్బందిని పలువురు ఎక్సైజ్ అధికారులు, సిబ్బంది ప్రత్యేకంగా అభినందించారు.

## ఎం ఈ ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడిగా ప్రకాష్

*నడిగూడెం, మార్చి3, ప్రభాతవార్త:*



సూర్యాపేట జిల్లా మాదిగ ఉద్యోగుల సమాఖ్య నూతన కార్యవర్గ సమావేశంలో నడిగూడెం గ్రామానికి చెందిన పాత కోట్ల ప్రకాష్ ను జిల్లా ఉపాధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎం ఈ ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు మంద దేవేందర్ ప్రసాద్ జాతీయ కార్యదర్శి డాక్టర్ కత్తి వెంకటేశ్వర్లు రాష్ట్ర కోశాధికారి చింత చాన్ విల్సన్ తన ఎన్నికకు ఎంతగానో సహకరించాల న్నారు. జిల్లాలో మాదిగ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని సంఘాన్ని బలోపేతం చేస్తానని ప్రకాష్ అన్నారు. ఎన్నికకు సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రమాదకరంగా విద్యుత్ ట్రాన్స్ఫార్మర్

*నడిగూడెం, మార్చి 3, ప్రభాతవార్త:*

మండలంలోని వేణుగోపాలపురం శ్రీ కోదండ రామస్వామి దేవాలయం సమీపంలో విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ ప్రమాదకరంగా తయారైంది. సిమెంట్ గు నలు పెట్టి దానిపై ట్రాన్స్ఫార్మర్లు బిగించారు. గు నలు దెబ్బతిన్నాయి. దీంతో ట్రాన్స్ఫార్మర్ కొంతమేరకు వంగింది. ప్రమాదకరంగా తయారయింది. ప్రమాదము చోటు చేసుకోక ముందే అధికారులు స్పందించి దిమ్మె నిర్మాణం చేపట్టి ట్రాన్స్ఫార్మర్ను ఏర్పాటు చేసి ఇబ్బందులు తొలగించాలని ప్రజలు కోరుతున్నారు.

## ఆన్ లైన్ లో ఫిర్యాదులకు అవకాశం

*నడిగూడెం, మార్చి 3, ప్రభాతవార్త:*

ఇందిరమ్మ ఇళ్ల పథకానికి దరఖాస్తులు చేసుకున్న వారు ప్రస్తుతము ఏ స్థితిలో ఉన్నాయో తెలుసుకునేందుకుగాను ఫిర్యాదులు స్వీకరించేందుకు ప్రభుత్వము ఆన్లైన్ వెబ్సైట్ ద్వారా అవకాశం కల్పించింది. ఇందిరమ్మ గృహాల పథకానికి ఎంపికైన లబ్ధిదారులతోపాటు పథకానికి సంబంధించి ప్రజలు ఫిర్యాదులు చేసుకునేందుకు అవకాశం ఉంది. ఒక్కొక్క నియోజకవర్గానికి 3,500 గృహాలు ప్రభుత్వము మంజూరు చేసిన సంగతి తెలిసిందే. ప్రజా పాలన లో దరఖాస్తులు చేసుకోగా విచారణ కూడా చేశారు. లబ్ధిదారులను ఎంపిక చేశారు. గ్రామ సభల్లో అర్హుల పేర్లను చదివి వినిపించారు. గృహాలు రానివారు తిరిగి దరఖాస్తులు చేసుకున్నారు. ప్రస్తుతం దరఖాస్తులు ఏ స్థితిలో ఉన్నాయో తెలియక ఎంతోమంది మండల కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారు. గ్రామ పంచాయతీ తీ కార్యదర్శులను అడిగి తెలుసుకుంటున్నారు. ఈ క్రమంలోనే ప్రభుత్వము దరఖాస్తుల స్థితిగతులను తెలుసుకునేందుకు ప్రత్యేక వెబ్సైటు ఏర్పాటు చేసి ఫిర్యాదులు చేసుకునే అవకాశాన్ని కల్పించింది. ఇందిరమ్మ గృహాల తెలంగాణ జీవో గౌట్ ఇన్ వెబ్సైట్ను ఓపెన్ చేసి ఆధార్ నెంబరు నమోదు చేయాలి. ఈ క్రమంలో స్క్రీన్ పై దరఖాస్తు స్థితిగతి కనిపిస్తుంది. సెల్ ఫోన్ నెంబరు నమోదు చేయగానే ఓటిపి వస్తుంది. ఆ తర్వాత పేరు ఇతర వివరాలు నమోదు చేయాల్సి ఉంటుంది. వెంటనే ఫిర్యాదుల కేటగిరి ఆప్షన్ కనిపిస్తుంది. ఈ అవకాశాన్ని దరఖాస్తుదారులు ఉపయోగించుకోవచ్చు.

## మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించిన ఏఎంసి చైర్మన్



*నేలకొండపల్లి, మార్చి 3 ప్రభాతవార్త:*

ఇటీవల చెన్నారం గ్రామంలో మృతి చెందిన షేక్.ఖాసీంబీ మృతిని పురస్కరించుకుని సోమవారం నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు, ఏఎంసి మాజీ చైర్మన్ శాఖమూరి రమేష్ మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అంతకు ముందు మృతురాలు షేక్.ఖాసీంబీ చిత్రపటం వద్ద వారు పూలు జల్లి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు వేగినాటి లక్ష్మినర్సయ్య, గూడవల్లి రామబ్రహ్మాం, నల్లాని మల్లిఖార్జున్‌రావు, మంకెన వెంకటేశ్వరరావు, మానుకొండ వెంకటేశ్వరరావు, నాగుల్ మీరా, తేజావత్ భాస్కర్, కొమ్మూరి ప్రసాదు, పెండ్యాల దేవశంకరరావు, మృతురాలి సోదరుడు షేక్.మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

## కన్నుల పండుగగా సీతారాముల, రాధాకృష్ణ కళ్యాణోత్సవాలు





*కామేపల్లి, మార్చి 3 ప్రభాత వార్త :*

కామేపల్లి లోని సద్గురు అవధూతేంద్ర సరస్వతి స్వామి స్మృతిమందిరంలో సోమవారం సీతారామచంద్రల రుక్మిణి సహిత రాధాకృష్ణ స్వాముల కళ్యాణ ఉత్సవాలు అత్యంత వైభవంగా కన్నుల పండగ జరిగాయి. అవధూతేంద్ర సరస్వతీ స్వామి స్మృతి మందిరం 30వ, వార్షికోత్సవా లు ఏడు రోజులు పాటు హరే రామ సంకీర్తన సప్తహం జరిగాయి. అనంతరం స్వామివారి హారతితో ముగిశాయి. ఈ సందర్భంగా జరిగిన కళ్యాణోత్సవాల్లో గ్రామస్తులు వివిధ ప్రాంతాల నుండి భక్తులు విశేషంగా పాల్గొని కళ్యాణోత్సవాలు తిలకించారు. బలగం భార్గవ శర్మ సాయి రామకృష్ణ నరసింహ శర్మ నేతృత్వంలో జరిగిన కళ్యాణోత్సవాల్లో దేవాలయ కమిటీ అధ్యక్షుడు గొట్టుపర్తి శివాజీ, మహంకాళి రామ నరసింహం గుప్త , పోరండ్ల నెహ్రూ, కేశగాని వెంకటేశ్వర్లు, సర్వ లక్ష్మి, స్థానిక తాసిల్దార్ సిహెచ్ సుధాకర్, మండల వ్యవసాయ అధికారి బి.తారా దేవి, మాజీ సర్పంచ్ అజ్మీర హరి నాయక్, బండి శ్రీనివాస్, దీవెల రామ నరసయ్య, నాగు బండి హనుమంతరావు, బైరోజు శ్రీనివాసాచారి, పెరుగు సైదులు, కేశ గాని నాగయ్య, మాజీ సొసైటీ డైరెక్టర్ అంతోటి అచ్చయ్య, మాజీ సర్పంచ్ అజ్మీర అర్జున్, కోటగిరి రాము, గొట్టుపర్తి రఘు, భక్తులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## నూతన దంపతులను ఆశీర్వదించిన లూసీ



*కామేపల్లి,మార్చి 3 ప్రభాతవార్త:*

కామేపల్లి మండలం ముచ్చర్ల మాజీ సర్పంచ్ జాటోత్ జాయ్ లూసీ నూతన దంపతులను సోమవారం ఆశీర్వదించారు. మాలోత్ రాజనాయక్‌జయమ్మ ఏకైక కుమారుడు హరికిషన్ బానోత్ ప్రభాకర్ జగదీశ్వరి ల ఏకైక కుమార్తె ఆస్విత వివాహ వేడుకకు హాజరై వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బంధుమిత్రులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.




**నేలకొండపల్లి, ఖమ్మం రూరల్, కూసుమంచి, తిరుమలాయపాలెం**

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఉన్నం బ్రహ్మాయ్య



*నేలకొండపల్లి, మార్చి 3 ప్రభాతవార్త:*

అప్పలనర్సింహపురం గ్రామంకు చెందిన బిఆర్ఎస్ నాయకుడు చుంచు ధర్మయ్య, భవాని దంపతుల కుమారుడు వివాహ మహోత్సవ రిసెప్షన్‌ను వేడుకలను పురస్కరించుకుని నూతన వధూవరులు గోపీనాథ్, నాగదీపికలను సోమవారం నేలకొండపల్లి మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మాయ్య ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ ఎస్ జిల్లా నాయకుడు మరికంటి రేణుబాబు, అప్పలనర్సింహపురం గ్రామ బిఆర్ఎస్ కమిటి అధ్యక్షుడు శీలం వెంకటనరసయ్య, కార్యదర్శి బండెల ప్రసాదు, ఉపాధ్యక్షుడు రాఘం విజయ్, చుంచు నాగేంద్రబాబు, కొండపల్లి నర్సింహారావు, ఎరగల కృష్ణ, కందుల వీరేష్, సోషల్ మీడియా అధ్యక్షుడు మాదాసు ఆదాం తదితరులు పాల్గొన్నారు.

## షాదీఖానా అభివృద్ధి రూ.50లక్షలు మంజూర్ చేసిన పొంగులేటి



*నేలకొండపల్లి, మార్చి 3 ప్రభాతవార్త:*

రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచారశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రత్యేక చొరవతో నేలకొండపల్లి ముస్లీమ్‌ల షాదీఖానా అభివృద్ధి నిర్మాణ పనులకు గాను రూ.50లక్షల నిధులు మంజూర్ చేయడం పట్ల నేలకొండపల్లి జమా మసీదు కమిటీ ప్రతినిధులు తమ హర్షం ప్రకటించారు. ఈ మేరకు సోమవారం నేలకొండపల్లి నందు జరిగిన విలేకరుల సమావేశంలో స్దానిక జమా మసీదు కమిటీ అధ్యక్షుడు మహబూబ్‌అలీ, కమిటి ప్రతినిధులు షేక్.సుభాన్‌మియా, పఠాన్‌పాషా, షేక్.రసూల్, షేక్.గౌస్‌మియా, ఖాసీం, షేక్.ఖాజా, షేక్.షాకీర్, షేక్.సత్తార్ తదితరులు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రేస్ నాయకులు నెల్లూరి భద్రయ్య, మామిడి వెంకన్న, బొడ్డు బొందయ్య, దోసపాటి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ అంతరాయం

*మునగాల మార్చి 3 ప్రభాతవార్త*

విద్యుత్ మరమ్మత్తుల కారణంగా నేడు 4 న మంగళవారం తాడువాయి, వెంకటరాంపురం గ్రామాల కు విద్యుత్ అంతరాయం కలగనున్నట్లు ఏ ఈ వికాస్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల మధ్య విద్యుత్ అంతరాయం తెలిపారు. వినియోగదారులు సహకరించాలని కోరారు

# వినూత్న సేవలు అందించేందుకు విద్యుత్ ప్రజావాణి

*లక్ష్మీదేవిపల్లి, మార్చి 3- ప్రభాతవార్త:*

విద్యుత్ వినియోగదారులందరికి మరింత చేరువై వారికి వినూత్న సేవలు అందిస్తున్నామని ఇందులో భాగంగా 'విద్యుత్ ప్రజావాణి' కార్యక్రమం చేపట్టామని భద్రాద్రి కొత్తగూడెం సర్కిల్ సూపెరింటెండింగ్ ఇంజనీర్ జి.మహెందర్ స్పష్టం చేశారు. వినియోగదారుల ఫిర్యాదులను తీసుకొని వాటిని సకాలంలో పరిష్కరించేందుకు ప్రతి సోమవారం "విద్యుత్ ప్రజావాణి" నిర్వహించనున్నట్లు తెలిపారు. 2024 జూన్ 17న ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని తెలిపారు. వినియోగదారుల ఫిర్యాదుల పరిష్కరించడానికి అన్ని సర్కిల్, డివిజన్, సెక్షన్ ఆఫీస్‌లలో అమలు చేస్తున్నామని తెలిపారు. వినియోగదారుల విద్యుత్ సమస్యలు ప్రధానంగా విద్యుత్ బిల్లుల సమస్యలు, మీటర్ల సమస్యలు, విద్యుత్ సరఫరాలో హెచ్చు తగ్గులు, క్యాటగిరి మార్పు, పేరు మార్పు ప్రమాధ భరింతగా ఉన్న స్థంబాలు తదితర విద్యుత్ ఫిర్యాదుల సమస్య తీవ్రతను బట్టి అప్పటికప్పుడే లేదా సమయం తీసుకొని పరిష్కరించడానికి దోహద పడుతుందని తెలిపారు. అలాగే వారితో సత్‌సంబంధాలు మరింత మెరుగు పడుతాయని అన్నారు. ఇప్పటి వరకు "విద్యుత్ ప్రజావాణి" లో 676 ఫిర్యాదులు రాగా, 624 పరిష్కరించామని తెలిపారు. ఇట్టి కార్యక్రమాన్ని విద్యుత్ వినియోగదారుల ఫిర్యాదుల పరిష్కారం కొరకు సర్కిల్ పరిధిలోని అన్ని ముఖ్య కార్యాలయాల్లో అనగా సర్కిల్ ఆఫీస్, డివిజన్ ఆఫీస్ , ఈఆర్వో , సబ్ డివిజన్ ఆఫీస్, సెక్షన్ ఆఫీస్ లలో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. డివిజన్ ఆఫీస్, ఈఆర్వో, సబ్ డివిజన్ ఆఫీస్, సెక్షన్ ఆఫీస్ లలో "ప్రతి సోమవారం "ఉదయం 10 గంటల నుండి ఒంటి గంట వరకు మరియు సర్కిల్ ఆఫీస్ లో అదే రోజు సమయం మధ్యాహ్నం 3 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఫిర్యాదులు చేయవచ్చని తెలిపారు.

## ఉద్యానవన శాఖ అధికారిని అందుబాటులో ఉంచండి

*తల్లాడ, మార్చి 03, ప్రభాతవార్త*



ఉద్యానవన శాఖ అధికారి అందుబాటులో లేకపోవడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా బిజేపి నాయకులు సోమవారం తహాశీల్దార్ వి.సురేష్‌కుమార్‌కు వినతిపత్రం సమర్పించారు. మండలంలో మిర్చి తోటలు సాగు చేస్తున్న రైతులకు సూచనలు, సలహాలు ఇవ్వకపోవడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని, తక్షణమే ఉద్యానవన శాఖ అధికారి అందుబాటులో ఉండేలా చొరవ చూపాలని నాయకులు ఆపతి వెంకట రామారావు, వాడవల్లి నాగేశ్వరరావు, గాదె కృష్ణారావు, తేజావత్ బాలాజీ నాయక్, తమ్మిశెట్టి కృష్ణ, పెరిక కిరణ్, చల్లా నరేష్‌లు వినతిపత్రం ఇచ్చిన వారిలో ఉన్నారు.

# కోల్ సిలో బంకర్ ఫెయిల్యూర్‌పై ఉన్నతస్థాయి విచారణ

## -కాంట్రాక్ట్ కంపెనీకి షోకాజ్ నోటీస్‌లు -భవిష్యత్తులో నిషేధం కొనసాగుతుంది

## -ప్రభాతవార్తతో సింగరేణి సిఎండి బలరాం-నిర్వహణలేమి ఆందోళనలు కలిగిస్తున్నది

*సత్తుపల్లి-ప్రభాతవార్త*

కోల్‌సిలో బంకర్ ఫెయిల్యూర్ ఉదంతంపై సింగరేణి సంస్థ సిఎండి ఎన్ బలరాం స్పందించారు. సత్తుపల్లి జెవిఆర్ ఓపెన్‌కాస్ట్‌లో జరిగిన కుంభకోణంపై సోమవారం నాడు ప్రభాతవార్త అందించిన కథన నేపధ్యంలో ఫోన్‌లో మాట్లాడుతూ.,తనకు ఈమధ్యనే విషయం తెలిసిందని, వెంటనే సంబంధిత కాంట్రాక్ట్ కంపెనీకి షోకాజ్‌నోటీస్ జారీ చేయడం జరిగిందని వెల్లడించారు. సివిల్ విభాగంలో జరిగిన ఈ తప్పిదం క్షమించరానిదని, తీవ్రంగా పరిగణిస్తున్నామన్నారు. కాంట్రాక్టర్ ఇచ్చే సమాధానానికనుగుణంగా తదుపరి చర్యలుంటాయని, అవసరమైతే భవిష్యత్తులో ఈ కంపెనీకి సింగరేణిలో స్థానం లేకుండా బహిష్కరిస్తామని ఆయన వెల్లడించారు. తాను జైపూర్‌లో బిజీగా ఉన్నందున ఇంతకుమించి సమాచారం ఇవ్వలేకపోతున్నట్లు సిఎండి చెప్పారు.

### జరిగిన విపత్తుకి బాధ్యులెవరు

సిఎండి బలరాం పేర్కొన్న అంశాలు బాగానే ఉన్నాయి. సంస్థాగతంగా వారి పరిధిలో ఉన్నంతవరకూ చట్టపరంగా, లేదా న్యాయ పరంగా నిర్ణయాలుంటాయి. అది రొటీన్ ప్రక్రియ. ఐతే రూ.110 కోట్ల విలువైన పనుల నాణ్యత ఇంత దారుణంగా ఉందంటే ఇందుకు బాధ్యులెవరనేది కూడా తేల్చాలని సింగరేణి కార్మిక సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. పనులు జరుగుతున్న సమయంలో అసలు ఆ సంస్థకు చెందిన సివిల్ విభాగ పర్యవేక్షణే లేకుండా పోయిందని, కనీసం వారు ఆ వైపుగా కూడా కన్నెత్తి చూడలేదని, కాంట్రాక్టర్ తన ఇష్టారాజ్యంగా పనులు తూతూమంత్రంగా పూర్తిచేసి కోట్ల బిల్లులు భోంచేశారని ఈ నాయకులు దుమ్మెత్తిపోస్తున్నారు. అనేక సార్లు ఈ విషయమై గతంలో విలేకర్ల సమావేశాలను కూడా నిర్వహించారు. కాంట్రాక్టర్‌కి షోకాజ్ నోటీస్ ఇవ్వడం, వాళ్ళేమో న్యాయపరిధిలో సమాధానాలు ఇవ్వడం ఇదంతా ప్రహసనంగా ముగిసే ప్రమాదమున్నది. బంకర్ ఫెయిల్యూర్ బయటపడి ఏడాది గడిచినా ఇప్పటిదాకా ఎలాంటి చర్యలూ లేవనేది గమనించాలి. ఇప్పుడేదో ప్రభాతవార్త ప్రముఖంగా కథనాన్ని అందించిన క్రమంలో మళ్ళీ సంస్థాగత కదలిక మొదలయింది తప్పా..,ఇన్నాళ్ళూ ఏమైనా ఎవరైనా పట్టించుకున్నారా లేదే. కాంట్రాక్టర్‌ని బహిష్కరించవచ్చు. అంతమాత్రాన సంస్థ నష్టపోయిన కోట్ల రూపాయాలను తిరిగి వెనక్కి ఎవరిస్తారు.

### "కోల్ సిలో" నిర్వహణాలేమి ప్రమాదం

సిఎండి బలరాం అన్నట్లు కాంట్రాక్టర్‌ని బహిష్కరించారే అనుకుందాం. అంత మాత్రాన జరిగిన నష్టం తిరిగి వెనక్కిరాదు. ఏడాది కాలంగా అసలీ బంకర్ మైంటెనెన్సే లేదనే వార్త ఆందోళన కలిగిస్తున్నది. "కోల్ సిలో క్లీనింగ్, ఇన్‌స్పెక్షన్, అండ్ రిపేర్ సర్వీసెస్" అంటూ అనేక శాస్త్రీయ నియమాలు పొందుపరచబడ్డాయి. దీనికోసం భారతదేశ వ్యాప్తంగా "ట్రస్ట్‌ఇన్‌ది టీమ్ ఆఫ్ ఇండస్ట్రియల్ ఏక్స్పెస్" పెద్దఎత్తున సౌకర్యాలు అందుబాటులో ఉంచింది. సిలో శుభ్రపరచడం, ఫెయిల్యూర్ మరమ్మతులు, వీలుకాకపోతే కూల్చివేతల నిర్ణయాలు, వంటి వార్షిక మైంటెనెన్స్ ఈ సిలో బంకర్‌కి విధిగా చేయాల్సి ఉంటుంది. "స్కిర్ట్ వెల్డ్" ప్రదేశాలను థరోగా తనిఖీ చేయడం, విధ్వంస రహిత (నాన్ డిస్‌ట్రక్టివ్) పరీక్షలు అనివార్యంగా చూడాలి. లేకపోతే వేలాదిటన్నుల బొగ్గ "ఫెసిలిటీ గ్రౌండ్" లోకి ప్రమాదవశాత్తూ పడి కార్మికులు రిస్క్‌లోచిక్కుకుంటారని, వార్నింగ్‌లున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో సిలో మైంటెనెన్స్ చేయకపోవడంతో కార్మికులు బిక్కుబిక్కుమంటూ కాలం గడుపుతున్నారు. ఈ ఉదంతానికి సంబంధించి మరింత సమాచారాన్ని అందించడం జరుగుతుంది.

## ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిశీలన వేగవంతం చేయాలి: కలెక్టర్

*కొత్తగూడెం కలెక్టరేట్, మార్చి 3 - ప్రభాతవార్త:*



ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తుల పరిశీలన వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లాస్థాయిలో పెండింగ్లో ఉన్న ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిశీలన పురోగతిపై అదనపు కలెక్టర్ డి వేణుగోపాల్, స్థానిక సంస్థల అదన కలెక్టర్ విద్యాచందన మరియు పంచాయతీ, నీటిపారుదల, టౌన్ ప్లానింగ్ మరియు రెవెన్యూ శాఖ అధికారులతో టెలి కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రణాళిక బద్ధంగా దరఖాస్తుల పరిశీలన పూర్తి చేయాలని అన్నారు. పంచాయతీ రెవెన్యూ మరియు నీటిపారుదల శాఖ అధికారులు బృందాలుగా ఏర్పడి క్షేత్రస్థాయిలో పరిశీలన ప్రక్రియ నిర్వహించాలని అధికారులను ఆదేశించారు.50 దరఖాస్తుల పరిశీలన పూర్తి చేయాలన్నారు. జిల్లాలోని వివిధ గ్రామాల్లో తక్కువ సంఖ్యలో పెండింగ్ లో ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను మూడు రోజుల్లో పూర్తి చేయాలని అధికారులు ఆదేశించారు. అశ్వారావుపేట మున్సిపాలిటీగా రూపాంతరం చెందినందున మున్సిపాలిటీలో ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిష్కారానికి కావలసిన లాగిన్ లను త్వరితగతిన వచ్చేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అవసరమైన చోట అదనపు లాగిన్ల ద్వారా అధికారులు సమన్వయంతో ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తుల పరిశీలన వారం రోజుల్లో పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

# వీకేఓసీ ప్రైవేటీకరణ చేయొద్దు...





## - ఏఐటీయూసీ అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య

*కొత్తగూడెం టౌన్, - ప్రభాతవార్త:*

సింగరేణి కొత్తగూడెం ఏరియాలోని జికెఓసీలో, వీకేఓసీ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా గుర్తింపు కార్మిక సంఘం ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి వట్టికొండ మల్లికార్జున్ రావు ఆధ్వర్యంలో ఏఐటీయూసీ నాయకులు శేషగిరిరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో కార్మికులు నల్ల బ్యాడ్జిలు ధరించి నిరసన తెలిపి మెమొరాండం అందించగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏఐటీయూసీ అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ... కొత్తగూడెం ఏరియా పరిధిలోని వీకేఓసీని ఏట్టి పరిస్థితిలో ప్రైవేటీకరణ చేయొద్దు అని ఇప్పటికే కొత్త బొగ్గుగనులు రాక సింగరేణి సంస్థ రోజు రోజుకి నిర్వీర్యం అవుతుంటే చేతికి వచ్చిన వీకే ఓసినీ ప్రైవేటు పెట్టుబడిదారులకు అప్పగించడం ఏమిటని ప్రశ్నించారు.

గత ప్రభుత్వం సింగరేణికి దక్కాల్సిన బొగ్గుగనులను ఉద్దేశ్య పూర్వకంగా నిర్లక్ష్యంగా చేసి ప్రైవేటుపరం చేసిందని నేడు అధికార కాంగ్రెస్ పార్టీ అటువంటి తప్పులు చేయకుండా ప్రైవేటీకరణ ను అడ్డుకుని బొగ్గు గనులను సింగరేణి కే చెందే విధంగా తక్షణమే చర్యలు తీసుకోవాలని లేకపోతే ఏఐటీయూసీ ఆధ్వర్యంలో కార్మిక వర్గ పోరాటాల తో ప్రైవేటీకరణ అడ్డుకొనుట తప్పదు అని హెచ్చరించారు. వీ కే ఓ సి లో చిన్న బొగ్గు పెళ్ళని కూడా తీయనియకుండ ప్రైవేటు వారిని అడ్డుకుంటాం అన్నారు. ఈ పోరాటంలో ఐ ఎన్ టీ యు సీ తో సహా మిగతా కార్మిక సంఘాలు కూడా తమతో కలిసి రావాలని కోరారు.

ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఏరియా బ్రాంచ్ సహాయ కార్యదర్శి గట్టయ్య, వైస్ ప్రెసిడెంట్ లు కథర్ల రాములు, శేషగిరిరావు,ఆఫీస్ బేరర్ లు హీరాలల్, మండల రాజేశ్వర రావు, బండారి మల్లయ్య, వీ కే వర్క్ షాప్ పిట్ కార్యదర్శి మధు కృష్ణ, ఏరియా స్టోర్స్ పిట్ కార్యదర్శి శ్రీనివాస్ మరియు జి కే ఓ సి కార్మికులు పాల్గొన్నారు